

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 245 | కర్నూలు | ఆదివారం అక్టోబర్ 05 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా

ఒక్కో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ

గత ప్రభుత్వ హయాంలో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం

అందుకే ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సిఎం బాబు

రోడ్ల గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించామన్న పవన్



విజయవాడ,అక్టోబర్4(శ్రీచక్ర) ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి ఆటోలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు. అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయన్నారు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశాంమని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయించామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్దిదారులకు రూ.436 కోట్లను అందించారు. విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ



కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు.కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం. సాంకేతికతను ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. అందరికీ అందిస్తున్నాం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది. జీఎస్టీ సంస్కరణలతో సూపర్ సేవింగ్స్. దసరా, దీపావళి, సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ. గత ఐదేళ్ల విధ్వంసం నా జీవితంలో చూడలేదు.

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం

కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ

బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్








న్యూఢిల్లీ,అక్టోబర్4 (శ్రీచక్ర) ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ‑రాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# ఏపీలో పిడుగులతో కూడిన వర్షాలు..

అమరావతి, అక్టోబర్ 4(శ్రీచక్ర) : ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు.

రెడ్ అలెర్ట్

విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఆరెంజ్ అలెర్ట్

అల్లూరి జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని ప్రఖర్ జైన్ తెలిపారు. 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయన్నారు. ఎవరూ చెట్ల కింద ఉండవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.కాగా, ఇప్పటికే వర్షాల దెబ్బకు ఉత్తరాంధ్ర జిల్లాలు వణికిపోతున్నాయి. వంశధార, నాగవళి నదులు పొంగి పలువురు ప్రాణాలు కోల్పోగా.. మరికొంతమంది నిరాశ్రయులు అయ్యారు. తాజాగా హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.




# దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం..

రాజమండ్రి, అక్టోబర్ 4:(శ్రీచక్ర) రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజమండ్రి కంబాల చెరువు చిరంజీవి బస్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మంత్రి నిమ్మల రామానాయుడు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లు చేపట్టిన ర్యాలీలో మంత్రి కూడా ఆటో నడిపారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఇచ్చిందన్నారు.ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన డ్రైవర్లందరికీ ఏడాదికి 15వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా రూ. 436 కోట్లు జమ అయ్యాయి. గత వైసీపీ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇస్తే, కూటమి ప్రభుత్వం 50 శాతం పెంచి రూ.15 వేలు అందిస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1,000 కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని చెప్పారు. పాతవాహనాలపై గత ప్రభుత్వంలో 20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను కుదించి, రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు కూటమి ప్రభుత్వం ప్రయోజనం చేకూర్చిందని తెలిపారు.

# నక్సల్స్‌తో చర్చల్లేవ్.. లొంగిపోండి..

## అమిత్‌షా హెచ్చరిక

జగదల్పూర్: (శ్రీచక్ర) నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు.'కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు




కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు.బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు.

# యాగి చేయాలనేదే జగన్ ఆలోచన.. మంత్రి ఫైర్

విశాఖపట్నం, అక్టోబర్ 4: విశాఖ వీఎంఆర్‌డీఏ ఏరినాలో ఆటో డ్రైవర్ల సేవా పథకం కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సేవా పథకం కింద ఈరోజు రూ. 15000 అందిస్తున్నామని తెలిపారు. ఆటో సోదరులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం 15 వేల రూపాయలను అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే ప్రభుత్వమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు పీపీకి ప్రైవేట్ పరానికి అర్థం తెలియడం లేదని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వంలో కేవలం 18 శాతం మాత్రమే మెడికల్ కాలేజ్ పనులు జరిగాయని.. వాటితో మెడికల్ కాలేజి ‑ సమస్యలు పట్టించుకోరని.. ఏదో రకంగా యాగి చేయాలనే ఆలోచన చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని.. అయినా వారి మనస్తత్వాలు, వారి వ్యవహారాల ధోరణి మారలేదంటూ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు.

# సంపాదకీయం

## కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా ?

దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్కలేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఏపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.

## ఘనంగా సౌత్ జోన్ సీనియర్ నేషనల్ ల్యాక్రోస్ చాంపియన్షిప్ పోటీలు ప్రారంభం






కర్నూలు స్పోర్ట్స్, అక్టోబర్ 4 (శ్రీచక్ర) : కర్నూలులో మొదటి సౌత్ జోన్ సీనియర్ నేషనల్ ల్యాక్రోస్ చాంపియన్షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని ఆదర్శ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ పోటీలను ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజీస్టు డాక్టర్. శంకర్ శర్మ, సౌత్ జోన్ రీజియన్ హోం గార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ ల్యాక్రోస్ క్రీడ ఎంతో ప్రాచీనమైనదని 11వ శతాబ్దంలో అమెరికా దేశస్తులు ల్యాక్రోస్ క్రీడను ఆడేవారన్నారు. ల్యాక్రోస్ క్రీడ భారత దేశంలో నూతనంగా వచ్చిందని దీనిలో క్రీడాకారులు రాణించాలని సూచించారు. 2028 సంవత్సరంలో జరిగే ఒలింపిక్స్ గేమ్స్ లో ల్యాక్రోస్ క్రీడను ఎంపిక చేశారన్నారు. ల్యాక్రోస్ ఒలింపిక్స్ గేమ్స్ లో భారతీయ క్రీడాకారులు పతకాలు సాధించాలని కోరారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అందువల్ల 25 సంవత్సరాల నుంచి విద్యార్థులు క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సాహం ఇస్తున్నానని తెలిపారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు మరో నాలుగు రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహబూబ్ బాష, రామకృష్ణ రెడ్డి, డాక్టర్. చంద్రశేఖర్ రెడ్డి, అనీ ప్రతాప్, శివారెడ్డి క్రీడా ప్రతినిధులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం





కర్నూలు, అక్టోబర్ 4 (శ్రీచక్ర): ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఆటో డ్రైవర్లు కు సీఎంచంద్రబాబు అండగా ఉంటారు

**నియోజకవర్గానికి రూ. 1,78 కోట్ల మంజూరు**
**టిటిడి కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లు సేవ పథకం ప్రారంభం**
**మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి**





మంత్రాలయం , అక్టోబర్ 4,(శ్రీచక్ర) : ఆటో డ్రైవర్లుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆటో డ్రైవర్లు సేవ పథకం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చారు. ముందుగా మాధవరం గ్రామం నుంచి మంత్రాలయం వరకు ఆటో డ్రైవర్లు తో ఆటో నడుపుతూ టిటిడి కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడరాదని ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లు సేవ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. చరిత్ర లో ఎన్నడూచూడని సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. అనంతపురం సభలో వాహనమిత్ర అందిస్తామని, చెప్పిన 20 రోజుల్లోనే అధికారులచే పనిని మొదలెట్టించిన విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు అన్నారు. మంత్రాలయం నియోజకవర్గం లో దాదాపు 1172 మందికి రూ. 1,75,80,000 రూపాయలు అందచేయడం జరిగిందన్నారు. ఆటో,క్యాబ్ డ్రైవర్లు తమ లైసెన్స్ గాని వాహనాలకు పాసింగ్ గాని లేని యెడల మరోసారి అప్లై చేసుకోవడానికి మరో అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. తల్లికివందనం మొదటిసారి రాని విద్యార్థులకు రెండు,మూడు విడతల్లో అందరికి వేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఆటో డ్రైవర్లు అమౌంట్ పడలేదంటే మీకు ఒక నెంబర్ ఇచ్చాం ఆ నెంబర్ కి కాల్ చేయండి. మీ సమస్య పరిష్కరించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , డీపీవో జి. భాస్కర్ ,ఆర్ టి ఓ రవీంద్ర బాబు , మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి ,బీజేపీ ఇంచార్జీ విష్ణు వర్ధన్ రెడ్డి ,టీడీపీ యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి ఎన్.రాజా రెడ్డి , టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి ,డిఎల్ పిఓతిమ్మక్క , ఎంపిడిఓ నూర్జహన్ కోసిగి ఎంపిడిఓ ఈశ్వరయ్య , కౌతాళం ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ పెద్దకడుబుర్ ఇంచార్జీ ఎంపిడిఓ జైరామ్ , మంత్రాలయం మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి ,అశోక్ రెడ్డి , టౌన్ అధ్యక్షుడు వరదరాజు, లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, పల్లెపాడు రామిరెడ్డి, మత్తురెడ్డి,కౌతాళం మండల నాయకులు సతీష్ నాయుడు, పెద్దకడబూరు మండలం అధ్యక్షులు మల్లికార్జున,,విజయ్ కుమార్, సొసైటీ చైర్మన్లు నాడిేనేని అయ్యన్న,వెంకటపతి రాజు, అడివప్ప గౌడ్, కురవ వీరేశ్, సాద్రి బసవరాజు, ఎరిగేరి రామలింగ,వక్రని వెంకటేష్,అరివిలి వీరేష్,సాతనూరు కోసిగియ్య,ఐటీడీపి అధ్యక్షులు రామకృష్ణ, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తిని రక్షించిన మాధవరం పోలీసులు



మంత్రాలయం , అక్టోబర్ 4, (శ్రీచక్ర) :తుంగభద్ర నదిలో ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తిని మాధవరం పోలీసులు శనివారం రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు, కర్ణాటక రాష్ట్రం దావనగేరి పట్టణానికి చెందిన శంకర్ అనే వ్యక్తి డిగ్రీ వరకు చదువుకుని ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడన్నారు. గత కొన్ని నెలల క్రితం తన భార్య అతనితో గొడవపడి పుట్టింటికి వెళ్ళిపోయిందని అంతేకాకుండా తన తండ్రి కుటుంబ పోషణ కోసం చేసిన అప్పులను ఎక్కువ అయినందున అప్పుల బాధ తట్టుకోలేక భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో శంకర్ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని శుక్రవారం దావనగిరి నుంచి మంత్రాలయం కు రావడం జరిగిందన్నారు. అయితే శనివారం సుమారు మూడు గంటల సమయం ప్రాంతంలో మాధవరం గ్రామానికి వచ్చి నది వంతెన పై నుండి తుంగభద్ర నదిలోకి దూకడం జరిగిందని చుట్టుపక్కల పొలాల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించటం జరిగిందని, అందులో భాగంగా పోలీసులు జాలర్ల సహాయం తో తెప్ప ద్వారా నదిలోకి దూకిన వ్యక్తిని రక్షించి వాళ్ళ తండ్రి కి సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.



## ప్రశాంతంగా ముగిసిన సర్వసభ్య సమావేశం..,

**సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎంపిడిఓ..,**






కోట అక్టోబర్ 4 (శ్రీ చక్ర): కోట మండలంలో శనివారం స్థానిక ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది.ఈ సందర్భంగా హాజరైన అధికారులు సంబంధిత విషయాలుపై సమావేశంలో వివరించడం జరిగింది.యూరియా వ్యవసాయ రైతులకు అందుబాటులో ఉందని వ్యవసాయాధికారి సుచేంద్ర ప్రసాద్ తెలిపారు.అదేవిధంగా స్థానిక తహసీల్దార్ కే.జే జే రావు,ఎంపిడిఓ దిలీప్ కుమార్ లు మాట్లాడుతూ మండలంలోని ప్రజల సమస్యలుపై తక్షణమే స్పందించే విధంగా అన్నీ శాఖాధికారులు ఎప్పటికప్పుడు వలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కే.జయ జయ రావు,ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్,జెడ్పిటిసి దాసరి కోటయ్య,ఎమ్ పి పి దాసరి. అంజమ్మ,అన్నీ శాఖాధికారులు,ఎంపిటిసి లు దారా సురేష్, నారాయణ,షేక్ షంసుద్దీన్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు


## రాష్ట్ర స్థాయి కెనోయింగ్, కయాకింగ్, డ్రాగన్ బోట్ పోటీలు ప్రారంభం





కర్నూలు స్పోర్ట్స్, అక్టోబర్ 4 (శ్రీచక్ర): రాష్ట్రంలో జిల్లా క్రీడలకు హబ్గా కర్నూలు నిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు లు అన్నారు. శనివారం గార్గేయపురంలోని కర్నూలు నగర వనం చెరువు నందు రాష్ట్ర స్థాయి 4వ కెనోయింగ్, కయాకింగ్, డ్రాగన్ బోట్ పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈఓ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ నూతన క్రీడలను అభివృద్ధి చేసేందుకు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. కర్నూలు జిల్లాకు జల క్రీడలను పరిచయం చేస్తున్న నిర్వాహకుల కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతూ సమానంగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే భవిష్యత్తు ఉద్యోగంగా ఉంటుందన్నారు. డీఎస్డీఓ భూపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుంచి చేయూతను అందిస్తున్నామన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేస్తే ఫలితాలు సాధించవచ్చు అన్నారు. రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయకుమార్ లు మాట్లాడుతూ క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడల్లో సత్తా చాటేందుకు క్రమం తప్పకుండా సాధన చేయాలని సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు సెంటర్ ఇన్చార్జ్ కార్తికేయన్, రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి డాక్టర్ రుద్ర రెడ్డి, కర్నూలు జిల్లా యోగా సంఘం ఉపాధ్యక్షులు సాయి కృష్ణ, కెనోయింగ్, కయాకింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు శివారెడ్డి, ఆంధ్రా ప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ సెక్రెటరీ మంచికంటి అవినాష్, కర్నూలు జిల్లా వాటర్ స్పోర్ట్స్ కోచ్ చంద్రశేఖర్, జిల్లా స్కేటింగ్ సంఘం సీఈఓ సునీల్ కుమార్, జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని కలిసిన కర్లపూడి.రాంబాబు




కోట అక్టోబర్ 4 (శ్రీ చక్ర): సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కోట మండలం కర్లపూడి పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు కర్లపూడి.రాంబాబు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువా కప్పారు.

# ఆటో డ్రైవర్లకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**జిల్లాలో అర్హులైన 13,495 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ లకు "ఆటో డ్రైవర్ సేవలో" పథకం కింద ఆర్థిక సాయంగా రూ.20.24 కోట్లు జమ:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, అక్టోబర్ 04 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తూ, జిల్లాలో అర్హులైన 13,495 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ లకు "ఆటో డ్రైవర్ సేవలో" పథకం కింద ఆర్థిక సాయంగా రూ.20.24 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలలోకి జమ చేసిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. విజయవాడ నుండి "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,90,669 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయంగా రూ.436 కోట్ల రూపాయల ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ లకు ఆటో ఫిట్నెస్ కోసం, ఆటో రిపేర్ ల కోసం, ఇన్సూరెన్స్ కోసం ఏడాదికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు..ఆటో డ్రైవర్ సేవలో " పథకం ద్వారా కర్నూలు జిల్లాలో 13,495 మంది డ్రైవర్ లకు 20 కోట్ల రూపాయలను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతోందని తెలిపారు.. సొంత ఆటో ఉ ఒడడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రేషన్ కార్డు తదితర అర్హతలు ఉంటే ఈ పథకం కింద లబ్ధి చేకూరుతుందన్నారు.. ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో ఆటో రిపేర్ లు చేయించుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ సక్రమంగా పాటించి ప్రయాణికులను భద్రంగా తీసుకొని వెళ్లి డ్రాప్ చేయాలని కలెక్టర్ ఆటో డ్రైవర్ లకు సూచించారు..కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం - అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన సాగిస్తోందన్నారు.. ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి సూపర్ సిక్స్ పథకాలు వందశాతం అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం కొరకు ఒకటే రోజు 8 వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం లో దాదాపు 14 వందల కోట్ల రూపాయలతో రోడ్లు రిపేర్ లు చేయించాం అన్నారు. దేశం లో 13 ఇండస్ట్రీయల్ హబ్ లు ఏర్పాటు లో భాగంగా మనకు ఓర్వకల్ హబ్ ఇవ్వడం జరిగిందన్నారు.. ఓర్వకల్లు హబ్ కొరకు మూడు వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని దీని వలన జిల్లా లో మరియు రాష్ట్రం గణనీయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు.. జైరాజ్ ఇస్పాత్ , డ్రోన్ హబ్ ,కోకోకోలా , రిలయన్స్ మొదలగు కంపెనీలు అక్కడ పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. ఆగస్టు నెల నుండి " స్త్రీ శక్తి పథకం " లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆటో డ్రైవర్ ల కు నష్టం కలుగుతుందని, వారి కొరకు " ఆటోడ్రైవర్ల సేవలో " పథకం అమలు చేసి సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందన్నారు. ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ తెలిపారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేక పోయినా ఈ పథకానికి 436 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రం లో దాదాపు 3 లక్షల మందికి లబ్ది చేకూర్చడం జరుగుతోందని, కర్నూలు జిల్లా లో 13,495 ఆటో డ్రైవర్ ల కు దాదాపు 20 కోట్లు పైగా ఖర్చు చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఉన్న పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయి అన్నారు.. కేవలం ఎన్నికలో హామీ ఇచ్చినవి మాత్రమే కాకుండా హామీ ఇవ్వని వాటిని కూడా చేస్తున్నారన్నారు.. అందులో భాగంగా ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికలలో హామీ ఇవ్వనప్పటికీ కూడా ఆటో డ్రైవర్లకి సహాయం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈరోజు వారికి "ఆటో డ్రైవర్ సేవలో " పథకం కింద 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు... అర్హత ఉండి ఆటో డ్రైవర్ లకు ఎవరికైన పథకం లబ్ధి చేకూరని ఎడల వారు ఫిర్యాదు చేసే విధంగా గ్రీవెన్స్ సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ సేవలో " పథకం ద్వారా రాష్ట్రంలోని 2,90,669 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించేకు గాను రూ. 436 కోట్ల రూపాయలను శాంక్షన్ చేశారన్నారు.. కర్నూలు జిల్లాలో 13,495 మంది డ్రైవర్ లకు 20 కోట్ల రూపాయలను వారి ఖాతాలో జమ చేస్తున్నారని తెలిపారు... గత ప్రభుత్వం కేవలం 10 వేల రూపాయల ఆర్థికసాయం అందచేస్తే కూటమి ప్రభుత్వం 15 వేల రూపాయల ఆర్థికసాయం అందిస్తుందన్నారు... స్త్రీ శక్తి పథకం కింద మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా బస్సులో ప్రయాణం చేసే విధంగా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు..నాయిబ్రాహ్మణులకు ఉచితంగా సెలూన్ ఉంటే 200 యూనిట్ ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు... అదే విధంగా పిల్లలు చదువులకు తల్లులకు ఆర్థిక భారం కాకూడదు అనే ఉద్దేశ్యంతో ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారందరి ఖాతాలో కూడా డబ్బు జమ చేసే తల్లికి వందనం కార్యక్రమంను తీసుకొని రావడం జరిగిందన్నారు. నిరుద్యోగులు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న డి ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఎంపికైన వారికి నియామక పత్రాలను కూడా అందచేయడం జరిగిందన్నారు.. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరిగిందన్నారు... దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనంత విధంగా మన రాష్ట్రంలో పెన్షన్ లను ఇస్తున్నామన్నారు... అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రతి ఏడాది 20 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు... అన్న క్యాంటీన్ ల ద్వారా పేదలకు రుచికరమైన నాణ్యమైన భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం కర్నూలు జిల్లాలో అర్హులైన 13,495 మంది డ్రైవర్ లకు 20.24 కోట్ల రూపాయల మెగా చెక్కును అందచేశారు. సమావేశంలో డి సి ఎం ఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్ , బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్ , రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి , విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతి , డి. టి. సి. శాంత కుమారి, జెడ్పి సి ఈ ఓ నాసర రెడ్డి , మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ,వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు , అధికారులు మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు..

## పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

**మొండి బకాయిదారులపై చర్యలు తీసుకోండి**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**




కర్నూలు, అక్టోబర్ 4 (శ్రీచక్ర): నగరపాలక సంస్థకు రావాల్సిన ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, అడ్మిన్ మరియు అమినిటీస్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను రూ.96.28 కోట్లు, తాగునీటి కొళాయి చార్జీలు రూ.15.05 కోట్ల డిమాండ్ ఉందని తెలిపారు. ప్రతి విభాగాధికారి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పన్ను వసూళ్లపై పూర్తి దృష్టి సారించాలని ఆదేశించారు. మొండి బకాయిదారులపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎటువంటి జాప్యం తగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఎం.ఈ. మనోహర్ రెడ్డి, ఆర్.ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## డోన్ పట్టణంలో "ఆటో డ్రైవర్ సేవలో" పథకాన్ని ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

**డోన్ నియోజకవర్గంలో 1,363 ఆటో డ్రైవర్లకు రూ.2.04 కోట్లు నేరుగా జమ**




డోన్, అక్టోబర్ 4 (శ్రీచక్ర): డోన్ పట్టణంలో ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ సేవలో" పథకాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. డోన్ పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం దగ్గర నుండి షాదిఖానా వరకు ఆటో ర్యాలీ నిర్వహించబడగా, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం షాదిఖానా వద్ద నిర్వహించిన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.15,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నట్లు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక బలం చేకూరుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజలతో పంచుకున్న ప్రతి హామీని నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యంగా కష్టపడే ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని అన్నారు.ఆటో డ్రైవర్లు రాత్రింబవళ్లు శ్రమించి సమాజానికి సేవలందిస్తున్నారు. వారి కుటుంబ భవిష్యత్తు భద్రత కోసం ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది అని వివరించారు. డోన్ నియోజకవర్గంలో 1,363 మంది అర్హులైన ఆటో డ్రైవర్ల ఖాతాల్లో మొత్తం రూ.2,04,45,000 జమ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే ప్రతి అర్హుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆటో యూనియన్ల ప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.పథకంప్రారంభోత్సవంసందర్భంగా ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేసి, ప్రభుత్వం పట్ల మరియు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు పోరాడుదాం



**కర్నూలుకు తాగునీరు, రైతులకు సాగునీటి ఆవశ్యకత గుర్తించాలి**
**గుండ్రేవుల ప్రాజెక్టు జిల్లాకు గుండెకాయ వంటిది**
**నవంబర్‌లో ప్రాజెక్టు సాధనకు కర్నూలులో దీక్ష**
**రైతులు, యువత, విద్యార్థులకు కేపియస్ అధినేత ఎం.శ్రీహర్ష పిలుపు**





కర్నూలు, అక్టోబర్ 4 (శ్రీచక్ర): సి.బెళగల్ మండల పరిధిలోని తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి పోరాడుతామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. శనివారం ఆయన సి.బెళగల్ మండల కేంద్రంతో పాటు సంగాల గ్రామ రైతులతో గుండ్రేవుల ప్రాజెక్టు ఆవశ్యకతపై చర్చించారు. అనంతరం తుంగభద్ర నది వద్ద గుండ్రేవుల ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా కోడుమూరులోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల నాయకులతో సమావేశమై, ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో మన ప్రాంతం ఉందని, ఎందరో హేమాహేమీలు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించినా ప్రయోజనం శూన్యమైందని అన్నారు. దశాబ్దాల తరబడి కొనసాగుతున్న వెనుకబాటుతనానికి ఇప్పటికైనా పాలకులు, ప్రజలు ఒక్కటై మన ప్రాంతం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. వచ్చే నెలలో కర్నూలు నగరంలో ప్రజలు, రైతులు, యువత, విద్యార్థులతో కలిసి గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు.ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా కర్నూలు నగరానికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడమే కాకుండా, జిల్లా రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు జిల్లాకు గుండెకాయ వంటిదని, జిల్లా పాలకులు, రైతులు, యువత, విద్యార్థులు అందరూ గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కేపియస్ సభ్యులు హరినాథ్ గౌడ్, సి. హెచ్. శ్రీనివాసులు, సురేష్, సోమశేఖర్, వెంకట్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ఎపీఎస్డీసీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ఆదోని, అక్టోబర్ 4 (శ్రీచక్ర): ఆదోని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమమునకు హాజరైన ×ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి. ఈ సందర్భంగా ×ఏపీఎస్డీసీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలోనే కూటమి ప్రభుత్వం సూపర్ సీక్స్ లోని ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు చేదోడుగా ఏడాదికి రూ.15000/-ఇస్తుందని, 2,90,669మంది లబ్దిదారుల ఖాతాలో రూ. 436కోట్లు కూటమి ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.పన్నులు, నిత్యావసర వస్తువుల పై ధరలు తగ్గింపు దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.రానున్న కాలంలో అందరూ కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మౌర్య భారత్ వాజ్, ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు తిక్కారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఒ ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు, జనసేనా నాయకులు మల్లప్ప, కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, అటో డ్రైవర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## ఈనెల 9వ తేది న మాన్యశ్రీ కాన్సిరాం వర్ధంతిని జయప్రదం చేయండి,




ఎమ్మిగనూరు, అక్టోబర్, 4 (శ్రీ చక్ర):- బహుజన రాజ్యాధికార పితామహుడు దాదాసాహెబ్ మాన్యశ్రీ కాన్సీరామ్ గారి వర్ధంతిని ఈనెల 9వ తేదీన కర్నూలులోని అంబేద్కర్ భవన్ నందు నిర్వహిస్తున్నట్లు బి.ఎస్.పి రాష్ట్ర మాజీ కార్యదర్శి ఆకేపోగు వనుములయ్య పేర్కొన్నారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుండి మాన్య శ్రీ కాన్షీరాం వారసులు,బహుజన భావ సోదరీ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఎస్పి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి డి.ఎర్రన్న,ఎమ్మిగనూరుఅసెంబ్లీ మాజీ అధ్యక్షులు జయరాజు,శాంతిరాజు, బి ఎస్ పి నాయకులు నాగరాజు, రంగస్వామి,అశోకు, ఆదాము,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులు పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఎస్పి నాయకులు డిమాండ్,




ఎమ్మిగనూరు, అక్టోబర్,4 (శ్రీ చక్ర):- భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న, విశ్వ జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి అవమానపరిచిన దుండగులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఆకేపోగు వనములయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మిగనూరులోని ప్రాంతీయ కార్యాలయంలో బి.ఎస్.పి మాజీ జిల్లా కార్యదర్శి ఆరె కంటి చిన్న దేవదానం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేటలో గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి అవమానపరచడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు అన్న చందంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడం ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని భారతదేశంలో తుడిచిపెట్టలేరని మనువాద శక్తులకు హితవు పలికారు డాక్టర్ బాబాసాహెబ్ భారతదేశంలోని ప్రతి పౌరుడికి ఆస్తిహకు, ఓటు హక్కు,సమానత్వపు హక్కు, విద్య హక్కు, వైద్య హక్కు, భారత దేశంలోని సహజ వనరులలో ప్రతి పౌరునికి భాగం కల్పించిన హక్కు ద్వారా భారత రాజ్యాంగాన్ని అందులోని ఫలాలను అందరూ సమానంగా అనుభవిస్తున్న నేటి తరంలో మనువాద శక్తులు ప్రభావంతో కొంతమంది ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితవాడలపై మూకుమ్మడిగా దాడులు చేయడము, సాంఘిక బహిష్కరణలు ప్రకటించడం దళితులకు ఎటువంటి పనులకు పిలవకుండా అంటరానితనాన్ని ప్రదర్శించడము, ఎక్కువైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల పట్ల కూటమి ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తే రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వానికి చరమగీతం పాడవలసి వస్తుందని హెచ్చరించారు.

## సానా సతీష్ బాబు ఫౌండేషన్ సేవలు అభినందనీయం : డాక్టర్ చప్పిడి



రామచంద్రపురం, అక్టోబర్ 4 (శ్రీచక్ర)సాన సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ఆధ్వ ర్యం పి 4 కార్యక్రమంలో బాగంగా కుడిపూడి వెంకటలక్ష్మీ అనే ఒంటరి మహిళల ఇల్లు నిర్మించి ఇవ్వడం అభినందనీయం అని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ ఉ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డా?చప్పిడి వెంకటేశ్వరరావు పేర్కోన్నారు.కరప మండలం సిరిగల్లపల్లిలంక గ్రామంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించి ఇల్లు ప్రారంబోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ ఉ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డా:చప్పిడి వెంకటేశ్వరరావు కొబ్బరి కాయలు కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించి రిబ్బన్ కత్తిరించి శిలాఫలకం ఆవిష్కరించి ఇల్లు ప్రారంబించారు. నూతనంగా గృహప్రవేశం చేసిన పితాని వీరవెం కట సత్యనారాయణ కళ్యాణి దంపతులకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ స్వీట్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ తలాటం హర్దీష్ మాట్లాడుతూ ఫౌండేషన్ తరపున ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు నిర్మించి ఇచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. డా?చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సానా సతీష్ బాబు ఫౌండే షన్ చేస్తున్న సామాజీక సేవా కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. మాజీ జెడ్.పి.టి సి. నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఫౌండేషన్ లైబ్రరీకి ఇచ్చిన కాంపిటీటివ్ బుక్స్ చదు వుకుని 25 మంది డి.ఎస్.సి.కి ఎంపిక కావడం శు భపరిణామం అన్నారు. అనంతరం ఇల్లు ప్రారం భోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తలాటం హరీష్ డా:చప్పిడి వెంకటేశ్వరరావు, నులుగుర్తి వెంక టేశ్వరరావును సత్యనారాయణ కళ్యాణి దంపతులు సాలువాలు కప్పి సత్కరించారు. ఈకార్యక్రమ ంలో పెంకే అప్పారావు, గుత్తుల శ్రీను, పెంకే దుర్గారావు, జార్జ, పినిశెట్టి సురేష్, కుడిపూడి జ్ఞానేశ్వరి శాఖ శ్రీను స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



## శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా రేఖగౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,





ఎమ్మిగనూర్, అక్టోబర్, 4 (శ్రీ చక్ర):-జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి అందించిన సేవలను గుర్తించి పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎమ్మిగనూరు ఇంచార్జీ రేఖగౌడ్ ను శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా ఎంపిక చేయడంపై నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా హర్షం వ్యక్తం చేశారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ దేశంలోనే రాయలసీమ ప్రాంతంలో కొలువైన శ్రీశైలం మల్లన్న పుణ్యక్షేత్రానికి ఎంతో ప్రత్యేకత ఉందని దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పాలక మండలిలో సభ్యురాలుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మానాయకురాలు రేఖగౌడ్ కు అందించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నామని జనసేన పార్టీ నాయకులు మాలిక్,నాగేష్,ఖాసింసాహెబ్, ఉత్తేజ్, వినోద్, మధు, మునిస్వామి, వెంకటేష్, తెలిపారు.

## ఘనంగా మహెబూబ్ సుభాని ఊరుసు మహోత్సవం,






ఎమ్మిగనూరు, అక్టోబర్,4 (శ్రీ చక్ర):-గ్యార్మీ షరీఫ్ సందర్భంగా మహెబూబ్ సుభాని ఊరుసు మహోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఎమ్మిగనూరు పట్టణంలోని హసన్ బేగ్ వీధిలో మహబూబ్ సుభాని ఉరుస్ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ టిడిపి నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. స్వామివారిని ప్రత్యేక ఫాతిహాలు చేసి దర్శించుకున్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాస్కర్ల చంద్రశేఖర్ కి దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ ఊరుసు కార్యక్రమంలో జామియా మసీద్ నూతన కమిటీ అధ్యక్షులు షబ్బీర్, టిడిపి నాయకులు గట్టు అల్తాఫ్, మోయింన్, జహీర్, వీరేంద్ర, మన్సూర్, తురేగల్ నజీర్ అహ్మద్, నవీన్ కుమార్, దర్గా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ అండ





కొయ్యలగూడెం అక్టోబర్ 4( శ్రీ చక్ర)కొయ్యలగూడెం మండల కేంద్రంలోని ఏఎంసీ గ్రౌండ్ లో ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం కారణంగా ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండటానికి ప్రతి ఏడాది 15 వేల రూపాయలు ప్రత్యేకంగా అందజేయడం గొప్ప సంక్షేమ కార్యక్రమం అని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు రాత్రింబవళ్లు శ్రమించి ప్రజలకు సేవలందిస్తున్నారని, వారి కుటుంబాలకు భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకురాలు నిర్మల కిషోర్, బిజెపి ఇంచార్జ్ కొండేపర్తి రామకృష్ణ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా నాయకులు కరాటం ఉ మా, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ్మూర్తి, పారేపల్లి రామారావు, అలాగే కూటమి పార్టీల మండల, టౌన్ ప్రెసిడెంట్లు, సొసైటీ చైర్ పర్సన్స్, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సంస్కృతి,సంప్రదాయాల సమ్మేళనంగా దుర్గా నిమజ్జన మహోత్సవం:మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు, అక్టోబర్ 4 (శ్రీచక్ర): సంస్కృతి సంప్రదాయాల సమ్మేళనంగా కర్నూలు నగరంలో దుర్గా నిమజ్జన మహోత్సవం నిర్వహిస్తున్నామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం స్థానిక తుంగభద్ర నదీ తీరాన సంకల్పాగ్ వద్ద ఉన్న దుర్గా ఘాట్ నందు జ్యోతి ప్రజ్వలనతో ఆయన నిమజ్జన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా 25 సంవత్సరాల క్రితం కర్నూల్ నగరంలో తొలిసారిగా దుర్గా మాత నవరాత్రుల కార్యక్రమాలను మొదలుపెట్టామన్నాడు. పది రోజులపాటు నియమ నిష్టలతో సాంప్రదాయ బద్ధంగా పూజల నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టమని టీజీ వెంకటేష్ తెలిపారు. మొదట్లో ఐదు పది విగ్రహాలతో ప్రారంభమైన దుర్గా మాత ఉత్సవాలు ప్రతి సంవత్సరము పెరుగుతో ఇప్పుడు 250 కి పైగా విగ్రహాలు నగరంలో ఏర్పాటు చేశారన్నారు. నగరంలోని ప్రజలందరూ భక్తి భావనలతో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసుకొని కుటుంబ సమేతంగా పూజల నిర్వహించడమే కాకుండా, నిమజ్జన కార్యక్రమానికి సహకరించడం అభినందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలో నవరాత్రి ఉ త్సవాలు విజయవాడ తర్వాత కర్నూలు బాగా జరుగుతుందన్న పేరు నగరానికి వచ్చిందన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న నగర ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్టు టీజీ వెంకటేష్ తెలిపారు. నిమజ్జన మహోత్సవం సజావుగా జరిగేందుకు సహకరించిన మున్సిపల్ అధికారులకు, పోలీసు అధికారులకు,









ఇరిగేషన్ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ దంపతులు, మేయర్ బివై రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరిత, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, బీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్రలో రామచంద్రపురాని అవార్డుల పంట

### ఆర్టీసీ బస్ స్టాండ్ కి జిల్లా స్వచ్ఛ అవార్డు మున్సిపాలిటీలోనూ పలువురుకి అవార్డులు

రామచంద్రపురం, అక్టోబర్,4( శ్రీచక్ర)స్వచ్ఛ ఆంధ్రా ? స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్ర స్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో 49 అవార్డులు దక్కాయి.జిల్లా స్థాయిలో 16 కేటగిరీల్లో 49 అవార్డులుకు గాను రామచంద్రపురం నియోజకవర్గంలో కె.గంవరం, రామచంద్రపురం మండలాలు తోపాటు రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిది అవార్డులు దక్కాయి. ఈ మేరకు శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.రాష్ట్ర స్థాయిలో 1 అవార్డు, జిల్లా స్థాయిలో 49 అవార్డులు సాధించడంలో "టీం డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ" జిల్లా ప్రజా ప్రతినిధుల, అధికారుల, సిబ్బంది, ప్రజల కృషికి నిదర్శనం అని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాకి వచ్చిన గుర్తింపు లో భాగస్వామ్యం అయిన ప్రతి వ్యక్తి, సంస్థ, గ్రామం, పాఠశాల, ఆసుపత్రి , స్వచ్ఛంద సంస్థలు,పారిశ్రామిక వేత్తలు, అందరి భాగస్వామ్యం కు నిదర్శనం అన్నారు. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతోందని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు .స్వచ్ఛ గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయి అవార్డు ఆత్రేయపురం మండలం






లొల్ల గ్రామ పంచాయతీకి దక్కింది . జిల్లా స్థాయిలో అవార్డులు ఉత్తమ స్వచ్ఛత హరిత అంబాసిడర్లుగా కే గంగవరం మండలం గంగేరు గ్రామపంచాయతీ చెందినఉండ్రాజవరపు మారేష్,కు దక్కింది ఉత్తమ స్వచ్ఛత యోధులులో రామచంద్రపురం మునిసిపాలిటి కి చెందిన పబ్లిక్ హెల్త్ వర్కర్ వడ్డాది సత్తిబాబు ,స్వచ్ఛ బస్ స్టేషన్లులో భాగంగా రామచంద్రపురం బస్ స్టాండ్ కి జిల్లా స్థాయిలో అవార్డు దక్కింది.అలాగే స్వచ్ఛ రైతు బజార్లుకి సంబంధించిన రామచంద్రపురం రైతు బజార్, స్వచ్ఛ పాఠశాలల్లో రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐ జి ఎం పి ఎల్ చింతపల్లి సూరన్న నగర్ ల్లో గల పాఠశాలకు,రామచంద్రపురం స్వచ్ఛ ఎస్ ఎల్ ఎఫ్ ఎస్ ల్లో బాగంగా రామచంద్రపురం కొత్త హరిజన పేటకు చెందిన బాను, అలాగే అంకం వారి స్ట్రీట్ కి చెందిన ఐశ్వర్యలకు ఈ అవార్డులు దక్కాయి.స్వచ్ఛ గ్రామం సంస్థలకు గాను రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామలకు ఈ అవార్డులు దక్కాయి . దీంతో రామచంద్రపురం నియోజవర్గంలో అవార్డులు దక్కిన ప్రతి ఒక్కరికి స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు

# శ్రమజీవులకు కూటమి చేయూత

## ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం

**తాతయ్య బాబు వెంకటేష్ ఆటో కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి**



.రామచంద్రపురం, అక్టోబర్, 4 ( శ్రీచక్ర)పాయకరావుపేట ఎమ్మెల్యే ప్రియతమ రాష్ట్రహోం శాఖామాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత ఆదేశాల మేరకుఆటో డ్రైవర్ల సేవలో ప్రభుత్వం ముందుకు వెళుతుందని గత ప్రభుత్వం పదివేల రూపాయలు ఇస్తే మన ప్రభుత్వం ప్రస్తుతం 15000 రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇచ్చి సహాయంగా నిలబడిందని మన రాష్ట్రంలో రెండు లక్షల 90000 మంది ఆటో డ్రైవర్లకు ఉపయోగ పడేలా అలాగే మన అనకాపల్లి జిల్లాలో 13 వేల మందికి ఉపయోగపడేలా ఆటో డ్రైవర్లకు మనీ వేయటం జరిగిందని రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మరియు పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పేర్కొన్నారు పాయకరావుపేట లో ఆటో డ్రైవర్ల సేవలో జరిగిన కార్యక్రమానికి రేపటి టౌన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు పద్దు వరహాలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సుమారు 1400 కోట్ల నిధులతో రాష్ట్రంలో ఎక్కడా కూడా గోతులు లేకుండా రోడ్లన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ గారు రాష్ట్రంలో ఎక్కడా కూడా గోతులు లేకుండా రోడ్లన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ గారు తీర్చిదిద్దారని తెలియజేశారు తీర్చిదిద్దారని తెలియజేశారు ఎన్నికలలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని పూర్తిగా అమలు చేశామని ఇప్పుడు ఆటో డ్రైవర్లకు కూడా అందుబాటులో ప్రభుత్వం పని చేస్తుందని మన పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 1900 మంది కార్మికులు లబ్ధి పొందారని తెలియజేశారు కార్యక్రమంలో జనసేన నాయకులు తోట నగేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రజలకు అందుబాటులో అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి ముందుకు వెళుతుందని ఆటో కార్మికులు అందరూ సహకరించాలని కోరారు కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేష్ రాష్ట్ర నాట్యకల మండలి డైరెక్టర్ విలియం కేరి అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు పాయకరావుపేట నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు మహిళా కన్వీనర్ప్రసాద్ ఆటో డ్రైవర్ల సంఘ అధ్యక్షులు అనేకమంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు రామకుమారి ప్రసాద్ ఆటో డ్రైవర్ల సంఘ అధ్యక్షులు అనేకమంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఆటో నడుపుతూ ఆటో డ్రైవర్ల ర్యాలీలో పాల్గొన్న ఎంపీ హరీష్

**ఆటోడ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం**

రామచంద్రపురం, అక్టోబర్ 4 (శ్రీచక్ర)స్వయం శక్తితో కష్టపడే శ్రమజీవులకు, ఆటో కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మరో హామీ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత రామచంద్రపురం వెల్ల బ్రిడ్జి వద్ద ప్రారంభమైన ఆటోల ర్యాలీలో ఎంపీ హరీష్ మాధుర్, ఆర్డీవో అఖిల, కూటమిపార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావులు ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఎంపీ హరీష్ కాఖి చొక్కా ధరించి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2, లక్షల 90 వేల 243 మంది లబ్ధిదారుల ఖాతాల్లో 15 వేల చొప్పున రూ.435.36 కోట్లు జమ చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 7,709 లబ్ధిదారులకు రూ.11.56 కోట్లు, రామచంద్రపురం నియోజవర్గంలో 1151 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల 10 వేల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 80 శాతానికి పైగా హామీలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందామన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్లు పెంపు, తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత సిలిండర్లు, ఇప్పుడు ఆటో డ్రైవర్ల సేవలో పథకాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రోడ్లు దీనస్థితిలో ఉండగా ఆటో, బస్సు ప్రయాణికులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు అన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు పూర్తి చేసి హామీలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. యువ నాయకులు, మంత్రి సుభాష్ సహకారంతో జిల్లాను మరింత ప్రగతి బాటలో నడిపిస్తాం అన్నారు. మంత్రి తండ్రి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు పదివేలు చొప్పున మాత్రమే ఇచ్చిందని, కార్మికుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.ఏటా రూ.15 వేలు చొప్పున ఇస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళుగా ప్రజలకు అందజేస్తూ అనతి కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజా మన్ననలు పొందింది అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత లిస్తూ కొంతమంది ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ లు చెల్లించామన్నారు. అలాగే ఆర్థిక స్తోమత లేని ఆటో డ్రైవర్ల పిల్లలను దత్తత తీసుకొని చదివించడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అత్యవసరం అయితే కార్పొరేట్ వైద్యం కూడా అందించేలా కృషి చేస్తున్నామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో ఎలక్ట్రానిక్ ఆటోలు కూడా సబ్సిడీపై ఇచ్చేందుకు మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఏదైనా సాంకేతిక కారణాలవల్ల ఆటో డ్రైవర్లకు 15 వేలు అందకపోతే అధికారులు లోపాలను సరిచేస్తారన్నారు. కార్మికుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రామికులను విస్మరించరని అన్నారు. ఆర్డీవో అఖిల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో ఆటో డ్రైవర్ల పాత్ర గొప్పదని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆటో కూడా ఒక భాగమని అన్నారు. రవాణా శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చదువుతో సంబంధం లేకుండా లైసెన్సులో పొందవచ్చని, ఆటో కార్మికులకు తమ శాఖ తరపున అండగా నిలుస్తామన్నారు. ఆటోలకు సంబంధించి బ్రేక్ కార్యకలాపాలు రామచంద్రపురం లోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆటో యూనియన్ల గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు ఎంపీ హరీష్ దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. బ్రేక్ కోసం అమలాపురం వెళ్లాల్సి వస్తుందని, దానివల్ల ఆటో కార్మికులు శ్రమ, ఖర్చులు అధికమవుతున్నాయన్నారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం తగ్గించిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై అధికారులు అవగాహన కల్పించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్ రాజు, ఎంపీడీవో రాంబాబు, తహసిల్దార్ మృత్యుంజయరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, నియోజకవర్గ ఇన్చార్జి కాకినాడ రామారావు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, ఆయా మండలాల అధ్యక్షులు కొత్తపల్లి శీను బాబు, మేడిశెట్టి వెంకటరమణ, డాక్టర్ బాబు, కూటమి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఆటో యూనియన్ల సంఘ నాయకులు తదితరులు పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుంచి 15 వేలు ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, తమ సమస్యల పట్ల స్పందిస్తూ, అండగా నిలుస్తున్న మంత్రి సుభాష్ కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కు కృతజ్ఞతలు తెలియజేశారు





## కోట లో ముత్తూట్ మినీ ఫైనాన్సియర్ ప్రారంభం




కోట అక్టోబర్ 4 (శ్రీ చక్ర): కోట మండలంలో కెనరా బ్యాంక్ ప్రక్కనే నూతనంగా ముత్తూట్ మినీ ఫైనాన్సియర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం కోట మండలంలో ముత్తూట్ ఫైనాన్సియర్ ను తిరుపతి పార్లమెంట్ మైనారిటీ నాయకులు, వాకాడు ఏ ఎమ్ సి దారా. ప్రమీల, బీజేపీ నాయకులు పాపారెడ్డి. పురుషోత్తమ రెడ్డి చేతులుమీదుగా ప్రారంభించారు. ప్రత్యేక గోల్డ్ లోన్ రైతులు, వ్యవసాయ ఔత్సాహిక, చిన్న తరహా వ్యాపారవేత్తలు కోసం ముత్తూట్ ఫైనాన్సియర్ ను ఏర్పాటు చేయడంతో ఉపయోగకరంగా ఉంటుందని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ నాయకులు షేక్. జలీల్ అహ్మద్ తెలిపారు. ముత్తూట్ ఫైనాన్సియర్ ను కోట లో ప్రథమంగా ప్రారంభిస్తున్నట్లు ముత్తూట్ ఫైనాన్సియర్ రీజనల్ మేనేజర్ ఎన్ కే మస్తాన్, జనరల్ మేనేజర్ రాజేష్, స్థానిక మేనేజర్ కిరణ్ కుమార్ లు తెలిపారు. ఫిక్స్డ్, సేవింగ్స్, గోల్డ్ లోన్స్, ఇన్సూరెన్స్, ఫాన్ తయారీ, నూతనంగా బంగారు కొనుగోలు చేయుడం, పలు ఎన్నో రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని కోట, వాకాడు, చిట్టమూరు మండలం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్సియర్ సిబ్బంది అనీల్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## అరకు పర్యాటకులకు కారివాన్...

విశాఖపట్టణం, అక్టోబరు 4, విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని సమకూర్చారు. ఒఖుఆఅతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. ఒఖుఆఅ ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళ్తుంది. ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారివ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాటకాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కారవాన్‌లో స్టార్ హోటల్ రేంజ్ సౌకర్యాలతో వివిధ ప్రదేశాలను చూసేందుకు వీలుగా ఉంటుంది. రాష్ట్ర పర్యాటక రంగానికి ఒక మంచి ప్రోత్సాహకమని చెబుతున్నారు. అయితే ఇప్పటికే వీకెండ్‌లో చిన్న, చిన్న కారవాన్లలో వెళ్లడానికి ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. అరకు, పాడేరు, లంబసింగి, వంజంగి, అనంతగిరి, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు వెళ్తున్నారు. శనివారం ఉదయం బయల్దేరి, ఆదివారం రాత్రికి తిరిగి వస్తున్నారు. ఐదు నుంచి పది మందికి సరిపడేలా, ఏడు సీట్ల కార్లు, 12 సీట్ల వ్యాన్లను కారవాన్లుగా మార్చుతున్నారు. వీటిలో నిద్రపోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, కుర్చీలు ఉంటాయి. కొన్ని చోట్ల మనమే డ్రైవింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. కుటుంబంతో కలిసి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు. పర్యటనకు వెళ్లే వారి సంఖ్యను బట్టి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయి. గాజువాక, మురళీనగర్, మధురవాడ, బీచ్ రోడ్డు ప్రాంతాల నుండి వీటిని తీసుకోవచ్చు. పర్యటనలకు వెళ్లేవారి కోసం ప్రత్యేక వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారాన్ని స్వయంగా వండుకోవచ్చు. ఇందుకోసం వాహనంలోనే స్టవ్, మినీ కిచెన్ ఉంటాయి. కుటుంబ సభ్యులు సరదాగా కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. మ్యూజిక్ నైట్, క్యాంప్‌ఫైర్ వంటి వినోద కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. ప్రయాణ దూరం, ఉండే రోజులను బట్టి రుసుము వసూలు చేస్తారు. వివిధ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కారవాన్‌లను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే ప్యాకేజ్ వివరాలపై క్లారిటీ వస్తుందంటున్నారు.

## మారనున్న ఆ 26 రోడ్లు

విశాఖపట్టణం, అక్టోబరు 4, విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు. విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభతరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు. భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది. 2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎఓఖీఆం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా పరదేశిపాలెం – గంభీరం.. శివశక్తి నగర్ – ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం – హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు.

## అరణి శ్రీనివాస్ కు తప్పని పాత వాసనలు

తిరుపతి, అక్టోబరు 4, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్ లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు. జనసేన నాయకులే ఆరణి శ్రీనివాసులుపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మరొకవైపు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కూడా ధీటుగా ఆరణి శ్రీనివాసులు స్పందించక పోవడం కూడా ఆరణిపై ఆగ్రహానికి కారణమయిందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నప్పటికీ పాత పరిచయాలతో ఆరణి శ్రీనివాసులు స్పందించడం లేదన్న అనుమానం పార్టీ నాయకత్వంలో వక్తమవుతుంది.. ఇటీవల తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లాస్ పీకారని తెలిసింది. ఇలాగైతే ఎలా.. కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలను కలుపుకుని పోవాలని పవన్ కల్యాణ్ చెప్పారట. పాత పరిచయాలుంటే వాటిని వదిలేయాలని, జనసేనలో కొనసాగాలనుకుంటే మారాలని ఆరణి శ్రీనివాసులుకు పవన్ కల్యాణ్ ఒకింత సీరియస్ గానే చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆరణి శ్రీనివాసులు ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి చేసే విమర్శలకు స్పందిస్తున్నారనితెలిసింది. మరొకవైపు తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతల నుంచి కూడా పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు ఆరణి శ్రీనివాసులుపై పవన్ కల్యాణ్ ఒక కన్నేసి ఉంచినట్లు సమాచారం. దీంతో వచ్చే ఎన్నికల్లో ఆరణి శ్రీనివాసులుకు టిక్కెట్ దొరుకుతుందా? అన్న డౌట్ కూడా పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు.

## చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!

కాకినాడ, అక్టోబరు 4,గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తెలిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గురించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈ చీరమేను రేటు కూడా అంతే స్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకాలు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మకాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేను ను కొనేందుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ మాసాల్లో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుందంటుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూహంగా నీటి ఉపరితలంపై నురగలా తేలుతూ కదులుతుంటాయి.. నీటి అలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమాహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది. ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలో ఉంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూహంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది..

# స్పోర్ట్స్ న్యూస్

## వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌కు వర్షం అంతరాయం.. టీమిండియా స్కోర్..?



మహిళల వన్డే వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. గువాహటి వేదికగా ఆతిథ్య భారత్, శ్రీలంక జట్ల మధ్య జరుగుతున్న ఆరంభ పోరు ప్రారంభమైన కాసేపటికే వర్షం మొదైలంది. దాంతో, అంపైర్లు ఆటను నిలిపివేశారు. 10 ఓవర్లకు టీమిండియా వికెట్ నష్టానికి43 పరుగులు స్కోర్ చేసింది.టాస్ ఓడిన భారత జట్టు బ్యాటింగ్‌కు దిగగా ఆదిలోనే ఓపెనర్ స్మృతి మంధాన(8) ఔటయ్యింది. ఆ తర్వాత ఓపెనర్ ప్రతీకా రావల్(18 నాటౌట్), హర్లీన్ డియోల్(15 నాటౌట్)లు మరో వికెట్ పడకుండా స్కోర్ బోర్డును ఉరికించారు. దాంతో 10 ఓవర్లకు టీమిండియా వికెట్ నష్టానికి43 పరుగులు స్కోర్ చేసింది. వీరిద్దరూ జోరు పెంచుదామనేలోపే వర్షం కురవడం మొదలైంది. దాంతో, సిబ్బంది పరుగున వచ్చి పిచ్‌ను ప్లాస్టిక్ కవర్లతో కప్పివేశారు. ప్రస్తుతానికి చినుకులు తగ్గడంతో సూపర్ సాపర్స్ సాయంతో ఔట్‌ఫీల్డ్‌ను సిద్ధం చేస్తున్నారు. 16:35కు ఆట తిరిగి ప్రారంభం కానుంది.


## భారత్ చేతిలో ఘోర పరాజయం.. పీసీబీ చైర్మన్ నఖ్వీపై తీవ్ర విమర్శలు.. తొలగించాలని డిమాండ్..!





యూఏఈ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో భారత జట్టు చేతిలో పాకిస్తాన్ ఘోర పరాజయం పాలైంది. టోర్నీలో వరుసగా మూడు మ్యాచుల్లో ఒడిపోయింది. ఆ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ చేతిలో పాక్ ఓడిపోగా.. భారత క్రికెటర్లు నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగా నఖ్వీకి ఇబ్బందులు తప్పలేదు. అయితే, ఓటమి తర్వాత సోషల్ మీడియా వేదికగా అభిమానులు నఖ్వీని వెంటనే బోర్డు చైర్మన్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రతిభావంతులైన ఆటగాళ్లను మాత్రమే జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాక్‌కు చెందిన పీటీఐ పార్టీ సీనియర్ నేత మూనిస్ ఎలాహి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ప్రధాని షాబాజ్ షరీఫ్‌కు ధైర్యం ఉంటే మొహ్సిన్ నఖ్వీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యక్తి తక్కువ సమయంలో పాక్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేశాడని ఆరపించారు. నఖ్వీ నిర్ణయాలు జట్టును బలహీనంగా మార్చాయని.. ఆయనను తక్షణమే తొలగించాలన్నారు. సింధ్ మాజీ గవర్నర్ మొహమ్మద్ జుబైర్ సైతం నఖ్వీని లక్ష్యంగా చేసుకున్నారు. పాకిస్తాన్ అత్యుత్తమ ఆటగాళ్లను నఖ్వీ జట్టు నుంచి తొలగించారని ఆరోపించారు. పాకిస్తాన్ అత్యుత్తమ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజం, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ మొహమ్మద్ రిజ్వాన్‌లను నఖ్వీ జట్టు నుంచి తప్పించారని.. వారి స్థానంలో సల్మాన్ ఆఘా, హారిస్ వంటి ఆటగాళ్లను ఎంపిక చేశారని.. ఈ నిర్ణయం పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను పూర్తిగా ఛిన్నాభిన్నం చేసిందని జుబైర్ ఆరోపించారు.జైలు శిక్ష అనుభవిస్తున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కూడా నఖ్వీని ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో పోల్చారు. ఆర్మీ చీఫ్ దేశానికి చేస్తున్నట్లుగానే మొహ్సిన్ నఖ్వీ పాకిస్తాన్ క్రికెట్‌కు కూడా చేస్తున్నాడని విమర్శించారు. భారత ఆటగాళ్లు నఖ్వీతో కరచాలనం చేయడానికి, ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించడం ఒక హెచ్చరిక అని జర్నలిస్ట్ ఉమర్ దరాజ్ గొండాల్ పేర్కొన్నారు. హాకీ తరహాలోనే పాకిస్తాన్‌లో క్రికెట్ పతనమైందని.. నఖ్వీని బిగ్ బాస్‌కి ఇష్టమైన వ్యక్తి కాబట్టి ఆయనను పీసీబీ చైర్మన్‌గా నియమించారని.. రాజకీయ నియామకాలు ముగిసే వరకు, పాకిస్తాన్ క్రికెట్ మెరుగుపడదంటూ వ్యాఖ్యానించారు.

## మొదటి నుంచీ ఇబ్బందే.. పెళ్లైన రెండో నెలలోనే తెలిసిపోయింది.. చాహల్‌పై ధనశ్రీ షాకింగ్ కామెంట్స్



టీమ్ఇండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. ప్రేమ, పెళ్లి, విడాకులు, వివాదాలు, ఆరోపణలతో వీరిద్దరూ నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నారు. ప్రేమించి వివాహం చేసుకున్న ఈ జంట ఈ ఏడాది మార్చిలో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. విడాకుల అనంతరం ఎవరి లైఫ్‌లో వాళ్లు బిజీగా మారిపోయారు. తాజాగా చాహల్‌తో తన వివాహ బంధం గురించి ధనశ్రీ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆ బంధం మొదటి నుంచీ ఇబ్బందుల్లోనే ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం రైజ్ అండ్ ఫాల్ రియాలిటీ షోలో కంటెస్టెంట్‌గా ఉన్న ధనశ్రీ.. తన వివాహం, విడాకులపై షాకింగ్ కామెంట్స్ చేశారు. వివాహం జరిగిన రెండు నెలల్లోనే చాహల్ మోసం బయటపడిందంటూ చెప్పుకొచ్చారు. ఈ షోలో తన వివాహ బంధంపై ధనశ్రీ వర్మకు ఓ ప్రశ్న ఎదురైంది. చాహల్‌ను పెళ్లి చేసుకొని పొరపాటు చేశానని మీకెప్పుడు అనిపించింది..? అని ఓ కంటెస్టెంట్ ధనశ్రీని అడిగారు. దీనికి ధనశ్రీ స్పందిస్తూ.. 'పెళ్లైన మొదటి సంవత్సరం.. రెండో నెలలోనే అతడిని పట్టుకున్నా' అంటూ సమాధానమిచ్చింది. ఆమె కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.విడాకుల తర్వాత ధనశ్రీ పెద్ద మొత్తంలో భరణం డిమాండ్ చేసిందనే వార్తలొచ్చాయి. ఈ వార్తలపై ధనశ్రీ ఇటీవలే క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అవన్నీ ఫేక్ వార్తలు అంటూ కొట్టిపారేశారు. 'నేను, చాహల్ పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నాం. కానీ, నేను ఏమీ మాట్లాడటం లేదని భరణం గురించి ఎవేవో కథనాలు వ్యాపింపజేస్తున్నారు. నాకు నచ్చిన విషయాలపై దృష్టి సారించాలని అమ్మానాన్న సూచించారు. అయినా.. జనాలకు ఇవన్నీ చెప్పి సమయం వృథా చేసుకోవడం నాకు నచ్చదు. ఇక భరణం విషయానికొస్తే అది నాకు అవసరం లేదు. కానీ, నేను రూ. 60 కోట్లు డిమాండ్ చేశానని అందరూ అనుకుంటున్నారు.ఇవన్నీ నిరాధారమైనవి. నేను అంత మొత్తాన్ని డిమాండ్ చేయలేదు. పైగా చాహల్ నుంచి నాకు ఇంతమొత్తం ఇస్తామని సందేశం కూడా రాలేదు. ఈ విషప్రచారం నిజం కాదు. బాధ్యతలేని సంస్థలు తమ ప్రయోజనం కోసం కుటుంబాలను వివాదాల్లోకి లాగుతుంటాయి. ఇలాంటి వార్తలు హానిచేస్తాయి. అందుకే మీడియాను నేను కోరేది ఒక్కటే. దయచేసి తప్పుడు వార్తలు ప్రచారం చేయకండి' అని ధనశ్రీ వర్మ సున్నితంగా హెచ్చరించింది.దంత వైద్యురాలైన ధనశ్రీ 2020 డిసెంబర్ 22న చాహల్‌ను వివాహం చేసుకుంది. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇద్దరి మధ్య వచ్చిన మనస్పర్థలు విడాకులకు దారి తీశాయి. 2020లో వీరి వివాహం జరగగా 2022 నుంచే ఈ ఇద్దరూ విడివిడిగా ఉంటున్న ఈ జంట ఈ ఏడాది ఫిబ్రవరిలో ముంబై ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇక ఈ ఏడాది మార్చి 20న వీరికి విడాకులు మంజూరయ్యాయి.

## పాకిస్తాన్ క్రికెటర్లకు షాక్ ఇచ్చిన పీసీబీ.. విదేశీ లీగ్‌లో ఆడకుండా ఔూఅ'బ సస్పెండ్..!

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో ఓటమి తర్వాత పాకిస్తాన్ ఆటగాళ్లకు పీసీబీ షాక్ ఇచ్చింది. ఆటగాళ్లకు ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను సస్పెండ్ చేసింది. దాంతో జాతీయ ఆటగాళ్లు ఇకపై ఏ విదేశీ టీ20 లీగ్, ఫ్రాంచైజీ తరపున ఆడేందుకు అనుమతి ఉండదు. పీసీబీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సయ్యద్ సమీర్ అహ్మద్ ఆటగాళ్లు విదేశీ లీగ్‌లకు బదులుగా దేశీయ క్రికెట్, అంతర్జాతీయ మ్యాచ్‌లపై దృష్టి పెట్టాలని సూచించారు. పీసీబీ నిర్ణయంతో పాకిస్తాన్ అగ్రశ్రేణి క్రికెటర్లను ప్రభావితం చేస్తుంది. ఈ సంవత్సరం ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్ లో బాబర్ ఆజం, షాహీన్ షా అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్, ఫహీమ్ అష్రఫ్, షాదాబ్ ఖాన్ పాల్గొనాల్సి ఉంది. హరిస్ రౌఫ్‌తో పాటు ఇతర ఆటగాళ్లు ఐఎల్ టీ20 లీగ్‌లో పాల్గొనాల్సి ఉంది.అయితే, ఎన్‌వోసీలను సస్పెన్షన్‌కు కారణాలను పీబీసీ వెల్లడించలేదని.. ఆసియా కప్‌లో జట్టు పేలవ ప్రదర్శనతో బోర్డు తక్షణ ప్రతిచర్యలు తీసుకున్నట్లుగా క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. పాక్ మీడియా సైతం ఇదే విషయాన్ని వెల్లడించింది. పాకిస్తాన్-భారత్ మధ్య జరిగిన ఆసియా కప్‌లో ఫైనల్‌లో భారత్ విజయం సాధించింది. మరో రెండు బంతులు ఉండగానే టీమిండియా లక్ష్యాన్ని ఛేదించి.. ఐదు వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించింది. కుల్దీప్ యాదవ్ పాక్ బ్యాటింగ్‌ను కుప్పకూల్చగా.. తిలక్ వర్మ (69నాటౌట్), శివమ్ దూబే (33) భారత్‌ను విజయం వైపు నడిపించారు. భారత్ వరుసగా రెండోసారి ఆసియా కప్‌ను నెగ్గింది. యూఏఈ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో భారత్ వరుసగా మూడుసార్లు పాకిస్తాన్‌ను ఓడించింది.ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా, ఫహీమ్ అష్రఫ్, హసన్ అలీతో సహా మితగా ఆటగాళ్లు లాహోర్‌కు చేరారు. ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పీసీబీ అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. పీసీబీ నిర్ణయం డొమెస్టిక్ క్రికెట్, జాతీయ జట్టుకు ప్రాధాన్యతలో మార్పులను సూచిస్తుందని క్రికెట్ నిపుణులు పేర్కొంటున్నారు. పాకిస్తాన్‌లో ఫ్రాంచైజీ క్రికెట్ ఆటగాళ్లకు ఒక ప్రధాన అవకాశం. అయితే, ఆశ్చర్యకరంగా భారత్‌తో ఓటమి తర్వాత ప్రతిసారీ ఇలాంటి వార్తలు వెలుగులోకి రావడం ఆశ్చర్యకరంగా ఉన్నది. అయినప్పటికీ పాకిస్తాన్ క్రికెట్ మౌలిక సదుపాయాల్లో ఎలాంటి మెరుగు కనిపించడం లేదని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.జట్టు పరిస్థితి దిగజారుతూనే ఉందని.. పలుసార్లు పీసీబీ చైర్మన్.. కొన్నిసార్లు కెప్టెన్, మరికొన్ని సార్లు కోచ్‌లను భర్తీ చేస్తారని.. ఆటగాళ్లపై విశ్వాసం చూపించడానికి బదులుగా వేటు వేస్తారంటూ విమర్శలు వస్తున్నాయి. అయితే, ఎన్‌వోసీలను రద్దు చేసిన నేపథ్యంలో ఆటగాళ్లు తిరుగుబాటు చేస్తారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇంతకు ముందు సైతం ఇలాంటి పరిస్థితే ఎదురైంది. పాకిస్తాన్ ఆటగాళ్లు తిరుగుబాటు చేయడంతో పీసీబీ దిగివచ్చింది. సస్పెన్షన్ ముఖ్యంగా పరిమిత అవకాశాలున్న తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్న యువ, ప్రతిభావంతులైన ఆటగాళ్లను ప్రభావితం చేస్తుందని పేర్కొంటున్నారు.



## ఆ టోర్నీ వల్లే ఆసియా కప్‌లో సక్సెస్ అయ్యా: కుల్దీప్ యాదవ్

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా విజేతగా నిలవడంలో కుల్దీప్ యాదవ్ కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్‌ల్లో 9.29 సగటుతో 17 వికెట్లు పడగొట్టి ఈ టోర్నీ హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థుల పతనాన్ని శాసించాడు. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లోనూ(4/30) నాలుగు వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అయితే ఈ టోర్నీకి ముందు దులీప్ ట్రోఫీ ఆడటం వల్లే ఆసియా కప్ 2025 టోర్నీలో మెరుగ్గా రాణించగలిగానని కుల్దీప్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్ పర్యటనలో ఒక్క మ్యాచ్ ఆడని కుల్దీప్ యదవ్.. దులీప్ ట్రోఫీ ద్వారా రిథమ్ అందుకున్నానని చెప్పాడు. ఫైనల్ అనంతరం రింకూ సింగ్‌తో కలిసి బీసీసీఐ టీవీతో మాట్లాడాడు.'ఏ బౌలర్‌కు అయినా చాలా కాలంగా క్రికెట్ ఆడనప్పుడు రిథమ్ అందుకోవడం కీలకం. నాకైతే చాలా ముఖ్యం. దాని కోసం నేను దులీప్ ట్రోఫీలో తొలి మ్యాచ్ ఆడాను. అందులో నేను చాలా ఎక్కువగా బౌలింగ్ చేశాను. అందుకే ఈ టోర్నీకి వచ్చేసరికి నా బౌలింగ్ మెరుగైంది. మిడిల్ ఓవర్లలో పరుగులు నియంత్రించడం, వికెట్లు తీయడం నా బాధ్యత. ఈ విషయంలో మా కెప్టెన్‌కు నాపై చాలా నమ్మకం ఉంది. నా బాధ్యతను నేను చాలా బాగా నిర్వర్తించాను. నాకు స్థిరమైన లక్ష్యాలు ఏం లేవు. అవకాశం వచ్చినప్పుడల్లా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం, జట్టు విజయానికి సహకరించడమే నా పని.'అని కుల్దీప్ యాదవ్ చెప్పుకొచ్చాడు.టీమ్‌మేనేజ్‌మెంట్ ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించినందుకు సంతోషంగా ఉందని టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తెలిపాడు. 'టీమిండియా విజయంలో తన వంతు పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్య నాపై పెద్ద బాధ్యతను పెట్టారు. పవర్ ప్లేతో పాటు డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయించారు. వారిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాను. పాకిస్థాన్‌తో ఫైనల్లో వికెట్లు తీయడానికి సంజూ శాంసన్ సహాయం చేశాడు. అతని సూచనలతోనే వికెట్లు తీసాను.'అని వరుణ్ చక్రవర్తి చెప్పుకొచ్చాడు.



# నడకతో లాభాలెన్నో!



శారీరకంగానే కాదు, మానసికంగా కూడా దృఢంగా ఉంటాం. ముఖ్యంగా కరోనా వంటి మహమ్మారులు ప్రజ్వరిల్లుతున్న వేళ జిమ్‌కు వెళ్లకపోయినా, కనీసం నడకను అలవాటుగా చేసుకొంటే ఎంతో ప్రయోజనం ఉంటుందనేది వైద్యుల మాట. పెరుగుతున్న కొవిడ్ కేసులు, లాక్‌డౌన్లవల్ల సాధారణ జీవనానికి బ్రేక్‌పడింది. ఒత్తిడి సర్వసాధారణమైపోయింది. దీని నుంచి ఉపశమనం కల్పించడంలో నడక బాగా ఉపయోగపడుతుంది. వారానికి 150 నుంచి 300 నిమిషాల వ్యాయామం అవసరమని అమెరికా ఆరోగ్య శాఖ సూచిస్తోంది. ఆరోగ్యకర జీవనానికి రోజుకు 10వేల అడుగులు వేయాలని 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' తాజాగా పేర్కొంది. రోజూ అరగంట నడక వల్ల చలాకీగా ఉంటారు. ఎందుకంటే నడిచేటప్పుడు ఎక్కువ ఆక్సిజన్ తీసుకొంటారు. ఫలితంగా మెదడు చురుగ్గా పనిచేస్తుంది. నాడులు చైతన్యమవుతాయి. వాకింగ్ అంటే నిదానంగా అడుగులో అడుగు వేసుకొంటూ చేయకూడదు. జాగింగ్‌లా ఉండాలి. అంతే వేగంగా చేతులు కూడా కదలాలి. దానివల్ల శరీరం వేడెక్కి, రక్తనాళాల్లోని కొవ్వు కరుగుతుంది. గుండెకు రక్త సరఫరా బాగుంటుంది. ఫలితంగా హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. అధిక బరువు, శరీరంలో కొవ్వు ఉండే సరిగ్గా నిద్ర పట్టదు. అలాగే 55 సంవత్సరాలు పైబడిన వారిలో కూడా నిద్ర సమస్య తలెత్తుతుంది. క్రమం తప్పని నడకతో ఈ సమస్యను అధిగమించవచ్చు. వారంలో కనీసం ఐదు రోజులైనా వాకింగ్ చేయాలనేది నిపుణుల సలహా. అదీ ఉదయం వేళల్లో పార్కుల వంటి పచ్చదనం నిండిన ఆహ్లాద ప్రదేశాల్లో నడవడం వల్ల రోజంతా మనసు ప్రశాంతంగా, ఉల్లాసంగా ఉంటుంది. చేసే పనిపై ఏకాగ్రత కుదురుతుంది. కరోనా లాంటి వైరస్‌ల దాడి నుంచి తప్పించుకోవాలంటే వ్యాధినిరోధకశక్తిని పెంచుకోవాలి. దీనికి నడక ఎంతో ఉపయోగపడుతుంది. వాకింగ్‌తో శరీరంలోని కొవ్వు కరిగి, ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కీళ్ల నొప్పులున్నవారికి నడక తప్పనిసరని నిపులు సూచిస్తున్నారు. మంచి ఆహారం తీసుకొంటూ, రోజూ నడకను జీవనంలో భాగం చేసుకొంటే మధుమేహాన్ని అదుపులో పెట్టవచ్చు. అరగంట నడిస్తే సుమారు 150 కేలరీలు కరుగుతాయి. బరువు తగ్గడానికి నడక అద్భుతంగా పనిచేస్తుంది.

కరోనా లాంటి వైరస్‌ల దాడి నుంచి తప్పించుకోవాలంటే వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవాలి. దీనికి నడక ఎంతో ఉపయోగపడుతుంది. వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవడంలో వ్యాయామం అద్భుతమైన మార్గం. దీనివల్ల

# వెల్లుల్లి, తేనెల మిశ్రమంతో బరువు తగ్గొచ్చా.?

కరోనా సంక్షోభ సమయంలో ప్రజల ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. కరోనా రాని వారి కూడా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తీసుకునే ఆహారంలోమార్పులు చేసుకుంటున్నారు. ముఖ్యంగా తేనెను ఆహారంలో భాగం చేసుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. తేనెలో ఉండే మంచి గుణాలే దీనికి కారణం. అయితే తేనెలో వెల్లుల్లి కలిపి తీసుకుంటే బరువు తగ్గొచ్చని కొందరు నమ్ముతుంటారు. మరి ఇందులో ఎంత వరకు నిజం ఉందో ఇప్పుడు తెలసుకుందాం..


తెనే, వెల్లుల్లి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా ఇవి జలుబు, బీపీ తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొందరి అభిప్రాయం ప్రకారం తేనె, వెల్లుల్లి కలిపి తీసుకుంటే మెటబాలిజమ్ పెరుగుతుంది. అయితే ఇది బరువు తగ్గడంలో ఉపయోగపడుతుందన్న దానిపై ఇప్పటి వరకు ఎలాంటి నిరూపణ మాత్రం లేదు. అయితే ఈ కారణంతో తేనె, వెల్లుల్లిని తీసుకోవద్దని చెప్పలేం.. ఎందుకంటే వీటి వల్ల బరువు తగ్గకపోయినా ఇతర లాభాలు మాత్రం కచ్చితంగా ఉన్నాయి. వీటివల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలపై ఓ లుక్కేయండి..× వెల్లుల్లిలో విటమిన్ బీ6, సీ, ఫైబర్, మాంగనీస్, క్యాల్షియం బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఎలుకపై జరిపిన ఓ ప్రయోగంలో వెల్లుల్లి ఇవ్వడం ద్వారా కొవ్వు తగ్గడాన్ని గుర్తించారు.× ఇక తేనె విషయానికొస్తే.. తెనే శరీరంలో గ్లూకోజ్ ఉత్పత్తికి ఉపయోగపడుతుంది. గ్లూకోజ్ మెదడులో చక్కెర శాతాన్నిపెంచడంతో పాటు కొవ్వు కరిగించే హార్మోన్ల విడుదలలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.× ఇదిలా ఉంటే వెల్లుల్లిని ఎక్కువ మోతాదులో ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకూడదు. దీని వల్ల నోటి



దుర్వాసనతో పాటు కడుపులో మంటలా ఉండడం, శరీరం దుర్వాసన, గ్యాస్, వాంతులు అయ్యే అవకాశం ఉంటుంది.× గర్భిణీలు, శరీరంలో రక్తం గడ్డకట్టకుండా ఉండడానికి ముందులు ఉపయోగించే వారు తేనే, వెల్లుల్లి కలిపి తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

# మేకప్‌తో నిద్రపోతున్నారా.. సమస్యలు కొనితెచ్చుకున్నట్టే..!

హైదారాబాద్: ఏదైనా శుభకార్యానికి వెళ్లాలంటే మగవాళ్లకు షర్ట్, ప్యాంట్ వేసుకుంటే సరిపోతుంది. కానీ ఆడవాళ్ల అలంకరణ అంత ఈజీగా పూర్తికాదు. వాళ్లు డ్రెస్సింగ్‌తోపాటు కేశాలంకరణ చేసుకోవాలి. ముఖానికి పౌడర్లు వేయాలి. కళ్లకు ఐ లైనర్ రాయాలి. పెదాలకు లిప్‌స్టిక్ పెటాట్టలి. అందుకు ఎంత సమయం పట్టినా సరే ఓపిగ్గా మేకప్ అవుతారు ఆడవాళ్లు. కానీ ఫంక్షన్ నుంచి తిరిగొచ్చిన తర్వాత వాటిని తీసేయడంలో మాత్రం చాలామంది బద్దకిస్తారు. మేకప్ అలాగే ఉంచుకుని నిద్రపోతారు. కానీ దీనివల్ల చిన్నచిన్న అనారోగ్య సమస్యల బారినపడే ప్రమాదం ఉందని చెబుతున్నారు వైద్య నిపుణులు. ఇంతకు ఆ సమస్యలు ఏమిటో మనం కూడా తెలుసుకుందామా..? కళ్లు అందంగా కనిపించడం కోసం ఐలైనర్, మస్కారా లాంటి వాటిని రాసుకుంటాం. అవి కళ్ల అందాన్ని రెట్టింపు చేస్తాయనడంలో ఎలాంటి సందేహం



లేదు. కానీ రాత్రి పడుకునే ముందు వాటిని తీసేయకపోతే కళ్ల నుంచి నీరు కారడం, కళ్లు ఎర్రగా మారడం, కంటి దురద వంటి సమస్యలు వస్తాయి. అందుకే పడుకునే ముందు ఐ మేకప్‌ను రిమూవర్‌తో తుడిచేయాలని, కళ్లను శుభ్రంగా చన్నీళ్లతో కడిగేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక ముఖంపై ఉన్న మేకప్‌ని తొలగించుకోకుండా ఎక్కువ సేపు ఉంచడంవల్ల అనేక చర్మ సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖంపై మేకప్‌ను వదిలేయడంవల్ల చర్మం పొడిబారి పోతుందని, వ్యర్థాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోతాయని అంటున్నారు. దాంతో వయసు మళ్లిన తర్వాత రావాల్సిన ముడుతలు ముందే వస్తాయంటున్నారు. కాబట్టి పడుకునే ముందు రిమూవర్‌తో మేకప్‌ను తొలగించుకోవడం ఉత్తమం. అదేవిధంగా పెదాలకు పెట్టుకునే లిప్‌స్టిక్‌ను కూడా పడుకునే ముందు తీసివేయకపోతే సమస్యలే అంటున్నారు నిపుణులు. లిప్‌స్టిక్‌ను ఎక్కువ సేపు తొలగించకుండా వదిలేస్తే అది పెదాలపై ఉండే తేమను పీల్చుకుంటుందట. దాంతో పెదాలు పొడిబారిపోయి పగుళ్లు వస్తాయట. ఈ పగుళ్లు తీవ్రంగా వేధిస్తాయి కాబట్టి పడుకునే ముందు లిప్‌స్టిక్‌ను తీసేయడమే మేలు.


# అరికాళ్ల మంటలకు చెక్ పెట్టేద్దాం



చాలామంది అరికాళ్ల మంటలతో బాధపడుతుంటారు. మంట వల్ల రాత్రిళు నిద్రపట్టక ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారికోసమే ఈ చిట్కాలు.. ఎన్నో కారణాలతో అరికాళ్ల మంటలు వస్తాయి. తగ్గించుకోవాలంటే గోరు వెచ్చని నీటిలో అరికాళ్లను ముంచితే ఉపశమనం కలుగుతుంది. అలానే అందులో కాస్త ఉప్పు కలిపితే పాదాల నొప్పులు కూడా తగ్గుతాయి. అల్లం రసంలో కొబ్బరినూనె కలిపి ఆ మిశ్రమాన్ని పాదాలకు మర్ధనా చేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే రక్త ప్రసరణ మెరుగై పాదాల మంట తగ్గుతుంది. వాకింగ్, జాగింగ్, రన్నింగ్ వంటి వ్యాయామాలను రెగ్యులర్‌గా చేయడం వల్ల అరికాళ్ల మంటలు తగ్గుముఖం పడతాయి. చేపలు, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, నట్స్, అవిసెగింజలు వంటివి ఆహారంలో భాగం చేసుకుంటే పాదాల మంటలు రాకుండా ఉంటాయి. ఏసీతో జాగ్రత్త! వేసవికాలం కదాని ఏసీలో గంటల తరబడి గడుపుతున్నారా? అయితే అది ఆరోగ్యానికి అంతమంచిది కాదని హెచ్చరిస్తున్నారు వైద్యులు. ఏసీ గదుల్లో తేమశాతం తక్కువగా ఉండటంతో డీ హైడ్రేషన్ సమస్య వస్తుంది. దాంతో తలనొప్పి, అది కాస్తా మైగ్రేన్‌కి దారి తీస్తుంది. ఏసీలో ఉండేవారికి చర్మం పొడిబారుతుంది. ఆ చల్లని వాతావరణంలో కూర్చుని ఒకేసారి ఎండలోకి వెళితే ఈ సమస్య ఇంకా పెరుగుతుంది. కళ్లు పొడిబారే సమస్య ఉన్నవాళ్లు అసలు ఏసీలో ఉండకూడదు. ఎక్కువసేపు అదేపనిగా ఉన్నా ముక్కు, గొంతు వంటి శ్వాసకోశ వ్యాధులొస్తాయి. చల్లటి గాలిలోని తేమ వల్ల బ్యాక్టీరియా వృద్ధిచెంది ఇన్‌ఫెక్షన్ బారిన పడతారు. ఆస్తమా, సైనస్, అలర్జీలు ఉన్నవారు ఏసీలో ఉండకపోవడమే ఉత్తమం.

# శీతాకాలంలో అల్లం టీ తాగితే, మీకు డబుల్ డోస్ ఆరోగ్య ప్రయోజనాలు..

శీతాకాలంలో, చాలా మంది శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి అల్లం టీ తీసుకుంటారు, అయితే అల్లం వల్ల కలిగే ప్రయోజనాలు జలుబును తొలగించడానికి మాత్రమే పరిమితం కావు అని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అవును, ఔషధ మూలకాలతో కూడిన అల్లం శరీరం నుండి అనేక వ్యాధులను వదిలించుకోవడానికి కూడా సహాయపడుతుంది. అల్లం టీ ప్రయోజనాలు: శీతాకాలంలో ప్రతి ఇంట్లో అల్లం టీ తీసుకోవడం సర్వసాధారణం. అల్లం ప్రభావం చాలా వేడి గుణం ఉంటుంది, దీని కారణంగా చాలా మంది ప్రజలు చల్లని వాతావరణంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి టీలో అల్లం వేయడానికి ఇష్టపడతారు. అల్లం టీ జలుబును తొలగించడమే కాకుండా, అనేక వ్యాధులను నియంత్రించడంలో కూడా చాలా సహాయకారిగా ఉంటుందని మీకు తెలుసా. అల్లం టీ టేస్ట్ మరియు చాలా ఆరోగ్యకరమైనది, కానీ శీతాకాలంలో, చాలా మంది ప్రజలు జలుబును తొలగించడానికి మాత్రమే టీలో అల్లం తాగుతారు. అదే సమయంలో, అల్లం టీ యొక్క నిజమైన ప్రయోజనాల గురించి చాలా మందికి పూర్తిగా తెలియదు. శీతాకాలంలో అల్లం టీ తాగడం వల్ల కలిగే కొన్ని ప్రత్యేక ప్రయోజనాల గురించి మీకు తెలియజేస్తాము. చలికాలంలో అనారోగ్యం నుండి ఉపశమనం పొందుతారు చలికాలంలో చాలా మంది మోషన్ సిక్ నెస్ సమస్యను ఎదుర్కొంటారు. అటువంటి పరిస్థితిలో, వికారం, వాంతులు మరియు జలుబు వంటి సమస్యలు సాధారణం. అల్లం టీ మెదడులోని గ్రాహకాలను అడ్డుకోవడం ద్వారా మోషన్ సిక్‌నెస్ లేదా మార్నింగ్ సిక్‌నెస్ నుండి మీకు ఉపశమనం కలిగించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఈఎఈం చినీతీశ్రీట అబీజూ 2022: ఫుట్‌బాల్ ఆటగాళ్ళు మైదానంలో ఎందుకు ఎక్కువగా ఉమ్మేతారు? గుండె ఆరోగ్యంగా ఉంటుంది చలికాలంలో అల్లం టీ శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అల్లం టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల మీ రక్తపోటును నియంత్రించడమే కాకుండా, గుండెపోటు, రక్తం గడ్డకట్టడం మరియు కొలెస్ట్రాల్ స్థాయిని పెంచే అవకాశాలను కూడా తగ్గిస్తుంది. ఒశ్రీబీఎతినితిబీఎ ఈనీతిశ్రీ: ఫుడ్ ను అల్యూమినియం ఫాయిల్ లో చుట్టేస్తున్నారా.. జాగ్రత్త సుమా! బరువు నష్టంకు సహాయం చేస్తుంది మీరు బరువు తగ్గడానికి శీతాకాలంలో అల్లం టీని కూడా తీసుకోవచ్చు. అల్లం టీ శరీరంలోని కొవ్వు స్థాయిని తగ్గించడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుందని మీకు తెలియజేద్దాం. దీని కారణంగా మీరు బరువు తగ్గడం చాలా సులభం. గుండె ఉ నరాల సమస్యల ప్రమాదాన్ని నివారించాలంటే... 'ఈ' ఆహారాలు తింటే చాలు! నొప్పి మరియు వాపు నుండి ఉపశమనం గాయం నొప్పి మరియు శరీరం యొక్క వాపు నుండి బయటపడటానికి అల్లం టీ కూడా ఉత్తమమైనది. అల్లంలో ఉండే జింజెరాల్ మరియు షోగోల్ అనే పదార్థాలు శరీరంలో ఇన్ఫ్లమేటరీ ఉత్పత్తిని తగ్గించడం ద్వారా నొప్పి మరియు వాపు నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి. అదే సమయంలో, అల్లం టీ తాగడం పీరియడ్స్ సైకిల్‌లో మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది అల్లంలో ఉండే జింజెరాల్ మరియు షోగోల్ అనే పదార్థాలు క్యాన్సర్ నివారణకు కూడా సహాయపడతాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిత్యం అల్లం టీ తాగడం వల్ల కడుపులో, ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదు. మనసు బాగా ఉంటుంది అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. దీని వల్ల మీ మెదడు ఎప్పుడూ చురుగ్గా మరియు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, అల్జీమర్స్ వంటి మతిమరుపు వ్యాధులు కూడా మీకు రావు.





# నల్ల ఎండు ద్రాక్షతో అద్భుత ఫలితాలు..!

## రక్తహీనత, ఎముకల వ్యాధికి చక్కటి పరిష్కారం..



మీరు తీపి నారింజ ఎండుద్రాక్షను తప్పక తింటారు కానీ ఎప్పుడైనా నల్ల ఎండుద్రాక్షను రుచి చూశారా? మీరు బ్లాక్ ఎండుద్రాక్షను ఎప్పుడూ తినకపోతే దాని ప్రయోజనాల గురించి మీకు తెలియదు. వాస్తవానికి నారింజ ఎండుద్రాక్షను ఆకుపచ్చ ద్రాక్ష నుంచి, నల్ల ఎండుద్రాక్షను నల్ల ద్రాక్ష నుంచి తయారు చేస్తారు. నల్ల ఎండుద్రాక్ష రుచి అమోఘంగా ఉంటుంది. నారింజ ఎండుద్రాక్ష కంటే చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

నల్లఎండుద్రాక్షలోప్రోటీన్, పిండిపదార్థాలు, ఫైబర్, చక్కెర, కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, విటమిన్ సి వంటి అనేక పోషకాలు ఉంటాయి. రక్తహీనత గుండె, బిపి, ఎముకలు, కడుపు, జుట్టు, చర్మానికి ఇది ఉపయోగపడుతుంది. దానిఅద్భుతమైనప్రయోజనాల గురించి తెలుసుకుందాం. 1. జీర్ణ వ్యవస్థ : నల్ల ఎండుద్రాక్షలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. రోజూ తీసుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థకు సంబంధించిన అన్ని సమస్యలు తొలగిపో తాయి. దీంతో పాటు, మలబద్ధకం సమస్యను కూడా తొలగిస్తుంది. దీనివల్ల కడుపు బాగా శుభ్రం అవుతుంది.

2. బోలుఎముకల వ్యాధి నయం చేస్తుంది.. : నల్ల ఎండుద్రాక్షలో బోరాన్ ఉంటుంది. ఇదిఎముకల అభివృద్ధికి ప్రసిద్ధి చెందింది. ఇది కాకుండా ఎముకల సాంద్రతను బలపరిచే కాల్షియం, మెగ్నీషియం కూడా ఇందులో ఉంటాయి.

3. రక్తహీనత సమస్యను తొలగి స్తుంది : ఈ రోజుల్లో పోషకాలు లేకపోవడం వల్ల రక్త హీనత సమస్య చాలా మందిలో కనిపిస్తుంది. ముఖ్యంగా మహిళల్లో ఇది చాలా సాధారణం. కానీ ప్రతిరోజూ నల్ల ఎండుద్రాక్షను తినడం ద్వారా రక్త నష్టం చాలా వేగంగా అధిగమించబడుతుంది.

4. అధిక బీపీ సమస్యను నియంత్రిస్తుంది : పొటాషియం, ఫైబర్ రెండూ అధిక బీపీని నియంత్రి స్తాయని నమ్ముతారు. ఈ రెండు కూ డా నల్ల ఎండుద్రాక్షలో పుష్కలంగా ఉంటాయి. ఇది అధిక బీపీ రోగులకు ప్రయోజ నకరంగా ఉంటుంది.

5. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది : చెడు కొలెస్ట్రాల్ కూడా గుండెపోటుకు ప్రధాన కారణాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. నల్ల ఎండుద్రాక్షలోని పాలీఫెనాల్స్, ఫైబర్ రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. గుండెను అన్ని సమస్యల నుంచి రక్షిస్తుంది.

6. ఎలా తినాలి : నల్ల ఎండుద్రాక్ష ఔషధ గుణాలను పూర్తిగా ఉపయోగించుకోవటానికి 7 నుంచి 8 నల్ల ఎండుద్రాక్షలను రాత్రిపూట నీటిలో నానబెట్టండి. నిద్రలేచి దాని నీళ్ళు తాగి ఎండుద్రాక్ష తినండి. తర్వాత అరగంట సేపు ఏది తిన కండి.

# శరీరంలో వేడిని తగ్గించే టమాటాలు

సాధారణంగా మనకు 98.6 డిగ్రీల ఫారన్ హీట్ (37 డిగ్రీల సెల్సియస్) అవసరం. అంత కంటే వేడి పెరిగితే... మనకు జ్వరం, నీరసం, తలనొప్పి, జలుబు, దగ్గు, వికారం, ఆకలి లేకపోవడం, అజీర్తి ఇలా సకల రోగాలూ వచ్చేస్తాయి. ఈ కరోనా రోజుల్లో శరీరంలో వేడి పెరిగితే చాలు... అది కరోనాయే నేమో అనే టెన్షన్ చాలా మందికి వచ్చేస్తోంది. కరోనా కాకపోయినా చాలా ఆందోళన చెందుతున్నారు. అందువల్ల మనం ఇప్పుడు శరీరంలో వేడిని తగ్గించే ఆహార పదార్థాలేంటో మన ' లైఫ్ స్టైల్ ' లో తెలుసుకుందాం. ఆకర్షించే రంగులో ఇట్టే మనల్ని పడేసే టమాటాలు నిండా పోషకాలతో ఉన్న ఆహారం. ఇవి అద్భుతంగా వేడిని తగ్గిస్తాయి. వీటిలోని లైకోపీన్... వేటిని చూడగానే..వీర లెవెల్లో యుద్ధం చేసి తగ్గించేస్తుంది. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, పాస్తాలు, బిస్కెట్లు, ఫ్రైలు, ఫ్రై చికెన్ , బంగాళాదుంప చిప్స్, చక్కెర కలిపిన టీలు, సోడాలు, కూల్ డ్రింకులు ఇవేవీ తినవద్దు. తింటే వేడి విపరీతంగా పెరుగుతుంది. సాధారణంగా పసుపు ఎక్కువ అయితే వేడి చేస్తుంది అంటారు మన పెద్దలు. కానీ వేడి చేసినప్పుడు ఇంకా ఎక్కువగా వాడేయాలి. ఇందులో కర్క్యుమిన్ అనే పోషకం ఉంటుంది. అది బాడీలో వేడిని అలా తగ్గిస్తుంది. డార్క్ చాకొలెట్‌లో వుండే కోకో బాడీలో వేడిని తగ్గిస్తుంది. ఐతే..చాలా మంది ఫ్రిజ్‌లో కూల్ చేసిన డార్క్ చాకొలెట్ తింటారు. అలా చెయ్యకూడదు. ఫ్రిజ్ లోంచీ దాన్ని బయటకు తీసి..కూలింగ్ తగ్గాక తినాలి. అప్పుడే ప్రయోజనం ఉంటుంది. మరీ ఎక్కువ తినకూడదు. గ్రీన్ ద్రాక్ష పండ్ల లో వుండే యాంతోసియానిన్స్ బాడీ టెంపరేచర్‌ని కంట్రోల్ చేస్తుంది. ఫ్రిజ్‌లో బాగా కూల్ చేసి మాత్రం తినకండి. కూలింగ్‌తో ఉన్నవి ఏవి తిన్నా..వేడి ఇంకా పెరగడం ఖాయం. కూలింగ్ పోయాక..అప్పుడు తినాలి. పండినవి కాకుండా పచ్చిగా గ్రీన్ కలర్‌లో ఉన్నవి తినాలి. గ్రీన్ టీని ప్రపంచవ్యాప్తంగా తాగుతున్నారు. ఇందులో వేడిని బాగా తగ్గించే గుణాలున్నాయి. ముఖ్యంగా ఎపిగాల్లోకాటెచిన్-3 గల్లాటే ఉంది. ఈ పేరు మనకు చిత్రంగాఉన్నాఇది మనకు వేడిని తగ్గిస్తుందని శాస్త్రవేత్తలు చెప్పారు. కాబట్టి..జ్వరమో, వేడో పెరిగిపోతే..గ్రీన్‌టీతాగితే సరి. పియర్స్ పండ్లు.. సంవత్సరమంతా లభించవు గానీ..ఇవి వేడిని తగ్గించడంలో బాగా పనిచేస్తాయి.





# చూపులతోనే హృదయాలు దోచుకుంటున్న అనుపమ!



అనుపమ పరమేశ్వరన్ ఈ మధ్యకాలంలో ఏం చేసినా అది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గానే నిలుస్తోంది. టిల్లు స్క్వేర్ మూవీతో తన రూట్ మార్చిన ఈ ముద్దుగుమ్మ వరుస ఫోటోషూట్స్, వరుస సినిమాలతో ఊపు మీద ఉంది.అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా తన ఇన్స్టా ఫోటోలతో మరోసారి స్పెషల్ మీడియాలో హైలెట్ గా నిలిచింది. తాజాగా ఎల్లో కలర్ క్రాప్ టాప్ లో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో గోల్డెన్ కలర్ టాప్ ఎల్లో కలర్ బాటమ్ తో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. అందాలతో రెచ్చగొడుతూ! స్లీవ్ లెస్ గోల్డెన్ కలర్ టాప్ లో తళుక్కుమని మెరిసిపోతుంది.. అంతేకాదు చెవులకు పెద్ద చెవి దుద్దులను పెట్టి తన లుక్ లో చెవి దుద్దులనే హైలెట్ చేసింది. రింగుల జుట్టుతో మత్తెక్కించే కళ్ళతో ఉన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఈ హాట్ ఫోటోలను చూస్తే ఎవరైనా సరే అనుపమ అందానికి ఫిదా అవ్వాల్సిందే. అలా ఫోటోలతో కుర్రకారు గుండెల్లో మంట పెట్టిన అనుపమ పరమేశ్వరన్ ఇలాంటి ఫోటోల వల్లే సోషల్ మీడియాలో మరింత ఫేమస్ అవుతుంది. ముఖ్యంగా ఈ హీరోయిన్ ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో సాంప్రదాయమైన లుక్ తో అందరినీ కట్టిపడేసింది. కానీ రాను రాను అందరిలాగే ఈ హీరోయిన్ కూడా తయారైంది అనేలా కొన్ని విమర్శలు ఎదుర్కుంది. ఎందుకంటే సినిమాల్లోకి వచ్చినా కొత్తలో అనుపమ పరమేశ్వరన్ ఒక్క సినిమాలో కూడా బోల్డ్ పాత్రలో నటించలేదు. పొట్టి బట్టలు వేసుకోలేదు. కానీ రౌడీ బాయ్స్ సినిమాతో రూట్ మార్చేసింది. ఈ సినిమాలో కాస్త బోల్డ్ గా నటించడంతోపాటు రొమాంటిక్ సన్నివేశాల్లో రెచ్చిపోయి నటించింది. దాంతో ఈ హీరోయిన్ ని ఇలాంటి పాత్రలో కూడా తీసుకోవచ్చని దర్శక నిర్మాతలకు ఓ క్లారిటీ వచ్చింది. సినిమాకి సీక్వెల్ గా వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో మాత్రం పూర్తి బోల్డ్ గా కనిపించింది. పొట్టి పొట్టి బట్టలు వేయడంతో పాటు లిప్ లాక్ లతో రెచ్చిపోయి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే అప్పటివరకు ఈ హీరోయిన్ ని అభిమానించిన అభిమానులు కూడా ఇదేంటి ఈ హీరోయిన్ ఇలా మారిపోయింది అని నోరెళ్లబెట్టి టిల్లు స్క్వేర్ సినిమాలో ఆమె పర్ఫామెన్స్ ను చూసి షాక్ అయిపోయారు. అయితే అలాంటి అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్ సినిమా తర్వాత బోల్డ్ పాత్రలకు కూడా ఓకే చెప్పి మరిన్ని అవకాశాలు అందుకుంటుంది.అలా ఈ హీరోయిన్ టిల్లు స్క్వేర్ మూవీ తర్వాత పరదా అనే లేడీ ఓరియంటెడ్ మూవీ తో వచ్చింది. పరదా అనే డిఫరెంట్ కాన్సెప్ట్ ఉన్న మూవీని ఎంచుకొని సమాజంలో ఆడవాళ్లు ఎదుర్కొనే ఇబ్బందుల గురించి ఈ సినిమాలో చూపించగా.. అందులో అద్భుతంగా నటించింది. కానీ ఈ సినిమా పెద్దగా విజయం సాధించలేదు. ఆ తర్వాత వెంటనే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో కిష్కింధపురి అనే మూవీ తో వచ్చి దెయ్యం పాత్రలో అందర్నీ భయపెట్టేసింది. అలా వరుస సినిమాలు చేస్తూ సౌత్ ఇండస్ట్రీలో బిజీ బిజీగా ఉంటున్న ఈ హీరోయిన్ చేతిలో ప్రస్తుతం ఎల్ క్లాసికో,ది పెట్ డిటెక్టివ్ అనే మలయాళ సినిమాలతో పాటు తెలుగులో భోగి, తమిళంలో బైసన్ అనే సినిమాలు ఉన్నాయి.


# సాయి పల్లవితో మరో మహానటి..?



వైజయంతి మూవీస్ బ్యానర్ లో కల్కి 2 మరింత భారీ రేంజ్ లో ఉండబోతుందని తెలుస్తుంది. ఐతే కల్కి 2898 ఎ.డి సినిమా తర్వాత నాగ్ అశ్విన్ పార్ట్ 2 కోసం ప్రీ ప్రొడక్షన్ వర్క్ అంతా పూర్తి చేసినా ప్రభాస్ డేట్స్ కోసం కొంత వెయిట్ చేయాల్సి వస్తుంది. ప్రభాస్ ఏమో వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. అసలైతే కల్కి 2 ఈ ఇయర్ రిలీజ్ అవ్వాల్సి ఉంది. కానీ అది ఇంకా సెట్స్ మీదకే వెళ్లలేదు. నాగ్ అశ్విన్ కల్కి 2 కి బ్రేక్.. ఐతే ప్రభాస్ డేట్స్ ఇప్పుడప్పుడే కష్టమని ఫిక్స్ అయిన నాగ్ అశ్విన్ కల్కి 2 కి బ్రేక్ ఇచ్చి మరో సినిమా చేయబోతున్నాడట. అది కూడ సూపర్ కాంబినేషన్ లో సినిమా ఉండబోతుందని టాక్. నాగ్ అశ్విన్ తన నెక్స్ట్ సినిమాను సాయి పల్లవితో చేస్తారని ఫిల్మ్ నగర్ సర్కిల్స్ టాక్. తను ఎంచుకున్న పాత్రకు పూర్తిస్థాయి న్యాయం చేస్తుంది సాయి పల్లవి. అలాంటి యాక్ట్రెస్ తో నాగ్ అశ్విన్ సినిమా అంటే ఆడియన్స్ లో క్యూరియాసిటీ ఏర్పడింది. అంతేకాదు నాగ్ అశ్విన్ కల్కి కి ముందు మహానటి సినిమా చేశాడు. మహానటి సావిత్రి జీవిత కథతో ఈ సినిమా వచ్చింది. కీర్తి సురేష్ లీడ్ రోల్ లో వచ్చిన మహానటి సినిమాతో ఆమెకు నేషనల్ అవార్డ్ వచ్చింది. సో ఇప్పుడు సాయి పల్లవితో నాగ్ అశ్విన్ మరో ఫిమేల్ సెంట్రిక్ సినిమా అనగానే సాయి పల్లవితో కూడా నాగ్ అశ్విన్ మహానటి రేంజ్ సినిమా చేసే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. మహానటితో సూపర్ హిట్.. నాగ్ అశ్విన్ కన్విక్షన్ ఇంప్రెస్ చేస్తుంది. ఎంచుకున్న కథను ఆడియన్స్ మెప్పు పొందేలా అద్భుతమైన విజువల్స్ తో అందిస్తాడు. ఎవడే సుబ్రహ్మణ్యం తో డైరెక్టర్ గా పరిచయమైన నాగ్ అశ్విన్ మహానటితో సూపర్ హిట్ అందుకున్నాడు. ఇక కల్కి 1 తో సెన్సేషనల్ హిట్ కొట్టాడు. కల్కి 2 పై పనిచేస్తున్నా కూడా ఆ సినిమాకు ఇంకా టైం పట్టేలా ఉందని ఈలోగా సాయి పల్లవితో ఒక సినిమా పూర్తి చేయాలని అనుకుంటున్నాడు నాగ్ అశ్విన్. తప్పకుండా నాగ్ అశ్విన్ ఈ క్రేజీ అటెంప్ట్ సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని చెప్పొచ్చు. సాయి పల్లవి కూడా తండేల్ తర్వాత తెలుగులో ఏ సినిమాకు సైన్ చేయలేదు. బాలీవుడ్ లో ఆమె వరుస సినిమాలు చేస్తుంది. నాగ్ అశ్విన్ సినిమా ఓకే అయితే మాత్రం సాయి పల్లవి ఖాతాలో మరో క్రేజీ మూవీ యాడ్ అయినట్టే లెక్క.




# రాశీ ఆశలు ఈసారైనా ఫలిస్తాయా?




ఎంత కష్టపడినా, ఎన్ని సినిమాలు చేస్తున్నా రాశీ ఖన్నాకు సరైన సక్సెస్ మాత్రం దక్కడం లేదు. ఊహలు గుసగుస లాడే సినిమాతో తెలుగు తెరకు హీరోయిన్ గా పరిచయమైన రాశీ ఖన్నాకి మొదటి సినిమాతోనే మంచి సక్సెస్ దక్కింది. చూడ్డానికి చబ్బీగా ఉండటంతో పాటూ ఆ సినిమాలో తన యాక్టింగ్ కూడా బావుండటంతో అందరూ రాశీకి ఫిదా అయిపోయారు. రాశీకి దక్కని స్టార్‌డమ్ ఆ మూవీ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు అందుకుని తక్కువ టైమ్ లోనే టైర్2 హీరోలందరినీ ఆల్మోస్ట్ కవర్ చేశారు రాశీ. ఒకప్పుడు కెరీర్లో వరుస ఛాన్సులతో బిజీబిజీగా గడిపిన రాశీ ఖన్నా వచ్చిన అవకాశాలనైతే అందుకున్నారు కానీ తాను కోరుకున్న స్టార్ హీరోయిన్ రేంజ్ కు మాత్రం ఎదగలేకపోయారు. అలా అని రాశీ ఖాతాలో హిట్ సినిమాలు లేవని కాదు, కానీ ఆ హిట్లేవీ రాశీకి కోరుకున్న స్టార్‌డమ్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. . అందాలతో రెచ్చగొడుతూ! తెలుగులో తగ్గిన అవకాశాలు మధ్యలో బాలీవుడ్ కు వెళ్లి అక్కడా తన అదృష్టాన్ని పరీక్షించుకున్న రాశీ ఖన్నా గత కొంతకాలంగా కెరీర్ పరంగా నిరాశలో ఉన్నారు. అయితే గత కొన్నాళ్లుగా రాశీకి పెద్దగా తెలుగు ప్రాజెక్టులు లేవు. దీంతో రాశీ ఆశలన్నింటినీ తన రాబోయే సినిమా తెలుసు కదా పైనే పెట్టుకున్నారు. నీరజ కోన దర్శకత్వంలో సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కిన ఈ మూవీలో రాశీ హీరోయిన్ గా నటించారు. తెలుసు కదాపైనే హోప్స్ తెలుసు కదా సినిమా కచ్చితంగా హిట్ అవుతుందని, ఆ హిట్ తో మళ్లీ తనకు టాలీవుడ్ లో అవకాశాలు వస్తాయని ఎంతో నమ్మకంగా ఉన్నారు రాశీ. మరి రాశీ కోరుకున్న సక్సెస్ ను తెలుసు కదా అందిస్తుందో లేదో చూడాలి. ఇకపోతే, ఈ సినిమాలో రాశీతో పాటూ శ్రీనిధి శెట్టి కూడా మరో హీరోయిన్ గా నటించారు. అక్టోబర్ 17న తెలుసు కదా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మళ్లీ స్పీడ్ పెంచుతున్న మాస్ రాజా!

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. రిజల్ట్ తో సంబంధం లేకుండా ఒక్క మూవీ తర్వాత మరొకటి లైన్ లో పెడుతున్నారు. కంటిన్యూ షూటింగ్స్ తో బిజీగా గడుపుతున్నారు. రీసెంట్ గా మిస్టర్ బచ్చన్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చినా, హిట్ ను అందుకోలేకపోయారు. ఇప్పుడు మాస్ జాతర మూవీతో మరికొద్ది రోజుల్లో సందడి చేయనున్నారు. భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమాతో అక్టోబర్ 31న థియేటర్స్ లోకి రానున్నారు. ఆ సినిమా సెట్స్ పై ఉండగానే.. నేను శైలజ, చిత్రలహరి వంటి హిట్ సినిమాలను డైరెక్ట్ చేసిన కిషోర్ తిరుమల దర్శకత్వంలో సినిమాను అనౌన్స్ చేశారు. రవితేజ కెరీర్ లో 76వ సినిమాగా వస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. పర్ఫెక్ట్ యాక్షన్ కామెడీ ఎంటర్టైనర్ గా ఖీ 76 ప్రాజెక్ట్ రూపొందుతోంది. 2026 సంక్రాంతికి రిలీజ్ చేసేందుకు ఇప్పటికే సన్నాహాలు చేస్తుండగా.. మేకర్స్ మూవీ షూటింగ్ ను పూర్తి చేస్తున్నారు. అది కూడా ఎలాంటి సౌండ్ లేకుండా కానిస్తున్నారు. స్పెయిన్ లో ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతుండగా.. మరికొద్ది రోజుల్లో ఆ షెడ్యూల్ కంప్లీట్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ షెడ్యూల్ తో సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినట్లేనని టాక్. ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరపనున్నారు. మాస్ జాతర రిలీజ్ తర్వాత రవితేజ ప్రమోషన్స్ ను నవంబర్ లో మొదలుపెట్టనున్నారు. అలా మళ్లీ రవితేజ స్పీడ్ పెంచుతున్నారని సమాచారం. ఏదేమైనా ఖీ 76 సంక్రాంతి రిలీజ్ టార్గెట్ గా అన్ని పనులను మేకర్స్ ప్లాన్ ప్రకారం చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. అదే సమయంలో సినిమా అవుట్ పుట్ బాగా వస్తుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. రవితేజ నుంచి మరో మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ మూవీ అని వినికిడి. ఇక సినిమా విషయానికొస్తే.. అత్యంత భారీ బడ్జెట్ తో ూఒఎ సినిమాస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే టైటిల్ ను ఇటీవల ఫిక్స్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలో అధికారికంగా ప్రకటించబోతున్నట్లు కూడా తెలుస్తోంది.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printe d at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**